RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :160 | బుధవారం, జనవరి 8, 2025 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2



**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136




## పిచ్చి తుగ్లక్ పాలనను తలపిస్తున్న


# వైఎస్ఆర్ ఉద్యాన వర్సిటీ ఇంచార్జి విసి పనితీరు

- ఇష్టారీతినా బదిలీలు అంతలోనే మధ్యంతర రద్దు ఉత్తర్వులు...
- సంవత్సరాలు తరబడి ఉన్నవాళ్లు ఉన్నచోటే...
- కావాల్సిన వారికి కావాల్సిన చోట కానివారిపై బదిలీలతో కక్షసాధింపు..
- ట్రాన్స్ఫర్ పాలసీని ఏ మాత్రం అనుసరించని ఇంచార్జి వి సి

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జనవరి 5 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా:- గత ఏడాది ఆగస్టు 15న భాధ్యతలు స్వరికరించిన వై ఎస్ ఆర్ ఉద్యాన విశ్వావిద్యాలయం ఇంచార్జి వైస్ ఛాన్సలర్ పిచ్చి తుక్లక్ ను తలపించేలా విశ్వావిద్యాలయంలో పాలన కొనసాగిస్తున్నాడు. తనకు అనుకూలంగా ఉన్నవారందరిని వాళ్ళు కోరిన ప్రదేశాలకు బదిలీలు చేస్తూ పదవులు ఇస్తూ తనకు వత్తసు పాలకని వారిని కక్ష సాధింపుగా బదిలీలతో వేదిస్తున్నాడు. వివరాల్లోకి వెళితే జూనియర్ అన్న నెపంతో ఏకంగా ముగ్గురు యూనివర్సిటీ అధికారులను తొలగించారు అయితే అందులో విస్తారణా సంచాలకులుగా ఉన్న మహిళా ప్రొఫెసర్ను పదవీనుండి తొలగించడమేకాక అప్పటివరకు విస్తారణా సంచాలకులుగా ఉన్న మహిళా ప్రొఫెసర్ను వెంటనే కొత్తగా నియమించబడిన విస్తరణ సంచాలకులకు టెక్నీకల్ అసిస్టెంట్ గా నియమించడం టీచింగ్ ఉద్యోగుల్లో తీవ్రచర్చకు దారిదీసింది. ఒక యూనివర్సిటీ అధికారిని తొలగించి రామచంద్రపురం బదిలీ చేసి వెంటనే మళ్ళీ కొవ్వూరు పరిశోధన స్థానానికి బదిలీచేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. దాదాపు రెండు వందలమంది టీచింగ్ స్టాఫ్ ఉన్న విశ్వావిద్యాలయంలో సెప్టెంబర్ నెలలో యూనివర్సిటీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఒకేసారి 45 మంది టీచింగ్ స్టాఫ్ ను బదిలీచేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు అందులో ఒకరిని ఉద్యాన కళాశాల అనంతరాజుపేట నుండి కృషి విజ్ఞాన కేంద్రం పెట్లూరు (వెంకటగిరి)కు బదిలీ చేసి వెంటనే అభ్యర్ధన మేరకు నిలుపుదలచేస్తూ ఉన్నచోటే కొనసాగిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు, సంవత్సరం కూడా గడవక ముందే

(మిగతా 2వ పేజీలో)

# మరో పార్టీ సింబల్ తెలియని నియోజకవర్గం నాది: సీఎం చంద్రబాబు



- కుప్పంలో చంద్రబాబు రెండో రోజు పర్యటన
- స్వర్ణ కుప్పం కార్యక్రమంలో ప్రసంగం
- తనపై మూడు బాధ్యతలు ఉన్నాయని వెల్లడి
- టీడీపీ కార్యకర్తలను ఎంటర్ ప్రెన్యూర్లుగా తయారుచేస్తామని వ్యాఖ్యలు

గత ఐదేళ్లలో ధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెడుతున్నానని, ఓట్లేసి గెలిపించిన ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత తనపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలందరికీ సుపరిపాలన అందించడమే లక్ష్యంగా జన నాయకుడు పోర్టల్ ను రూపొందించామని, మొదట కుప్పంలో దీన్ని అమలు చేసి, ఆపై రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ అందుబాటులోకి తెస్తామని చెప్పారు. సీఎం చంద్రబాబు కుప్పం పర్యటన నేడు రెండో రోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేనని అన్నారు. తనను 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, ఈ నియోజకవర్గ ప్రజలకు సైకిల్ గుర్తు తప్ప మరో పార్టీ సింబల్ తెలియదని, తనపై మొదటి నుంచి నమ్మకం చూపిస్తున్నారని అన్నారు. మారుమూల ప్రాంతమైన కుప్పం నియోజకవర్గంలో మరో పార్టీ జెండా ఎగరలేదని వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో కుప్పాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా స్వర్ణ కుప్పం విజన్ - 2029కి రూపకల్పన చేశామని, ఇప్పుడు కుప్పం ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి న్యాయం చేయడం కోసం జన నాయకుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు వివరించారు. నేను పార్టీ అధ్యక్షుడిని. కుప్పం ఎమ్మెల్యేని. రాష్ట్ర ముఖ్యమంత్రిని. నాపై మూడు రకాల బాధ్యతలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో టీడీపీ కార్యకర్తలు మేమిచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లేయించారు. పార్టీ అధ్యక్షుడిగా ఆ హామీలు నెరవేర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. అలాగే కుప్పం ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజల బాగోగులు నేను చూసుకోవాలి. స్థానికులు వారి సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చేందుకు వీలుగా జననాయకుడు పోర్టల్

(మిగతా 2వ పేజీలో)

# కాంగ్రెస్, బీజేపీ పరస్పర దాడులు

- ముగ్గురు బీజేపీ నేతలతోపాటు అబిడ్స్ ఇన్‌స్పెక్టర్‌కు గాయాలు
- అనంతరం గాంధీభవన్ ముట్టడికి ప్రయత్నించిన బీజేపీ కార్యకర్తలు
- కాంగ్రెస్ నేతల ఫ్లెక్సీల చించివేత
- రమేశ్ బిదూరీ వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించిన కాంగ్రెస్ శ్రేణులు



హైదరాబాద్ : హైదరాబాద్‌లోని నాంపల్లి వద్ద బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంకాగాంధీని ఉద్దేశించి ఢిల్లీ బీజేపీ నేత రమేశ్ బిదూరీ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహించిన కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించేందుకు వచ్చారు. వారిని అడ్డుకునేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ కార్యాలయంపైకి కోడిగుడ్లు, రాళ్లు విసిరారు. కర్రలతో దాడికి ప్రయత్నించడంతో ప్రతిగా బీజేపీ కార్యకర్తలు ఎదురుదాడికి ఉపక్రమించారు. దీంతో రెండు పార్టీల కార్యకర్తల మధ్య

(మిగతా 2వ పేజీలో)



# కొత్త మెట్రోలకు ఏప్రిల్‌లో టెండర్లు

## మెట్రోలు, ఎలివేటెడ్ కారిడార్లపై సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్: ఫ్యూచర్ సిటీ, శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలకు సంబంధించి వచ్చే ఏప్రిల్‌లో టెండర్లు పిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మార్చిలోగా డీపీఆర్‌లు (సమగ్ర ప్రాజెక్టు నివేదికలు) పూర్తి చేసి, కేంద్రం నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణాలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై సీఎం మంగళవారం తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం- ఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ), జేబీఎస్-శామీర్‌పేట మెట్రో (22 కి.మీ), ప్యారడైజ్- మేడ్చల్ మెట్రో (23 కి.మీ) మార్గాలకు సంబంధించిన భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో

(మిగతా 2వ పేజీలో)

# సుప్రీంలో న్యాయపోరాటం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి
- 'క్వాష్' కొట్టివేతపై సర్వోన్నత న్యాయస్థానానికి
- న్యాయవాదుల సమక్షంలో ఏసీబీ విచారణ జరిపేలా హైకోర్టుకు..
- కోర్టు నాకు ఉరిశిక్ష వేసినట్లుగా కాంగ్రెస్ నాయకులు చంకలు గుద్దుకుంటున్నారు
- రేవంత్ మొగోడైతే ఫార్ములా-ఈ పై తన జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో చర్చ పెట్టాలని సవాల్
- హైకోర్టు తీర్పు నేపథ్యంలో కేటీఆర్‌తో పార్టీ ముఖ్యనేతల భేటీ



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని అడ్డు పెట్టుకుని తనపై బురదచల్లేందుకు పెట్టిన అక్రమ కేసులపై పోరాడేందుకు రాజ్యాంగం, చట్టపరంగా ఉన్న హక్కు లను ఉపయోగించుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఏసీబీ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ తాను దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంపై సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. అక్కడ న్యాయపోరాటం కొనసాగుతుందన్నారు. మరోవైపు 9న జరిగే ఏసీబీ విచారణకు తన న్యాయవాదులతో పాటు హాజరయ్యేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ బుధవారం హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు. హైకోర్టు నుంచి ఉపశమనం దొరికితే ఏసీబీతో పాటు ఈ నెల 16న ఈడీ విచారణకు కూడా హాజరవుతానని ప్రకటించారు. మంగళవారం రాత్రి కేటీఆర్ బంజారాహిల్స్‌లోని నందినగర్ నివాసంలో పార్టీ నేతలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'చట్టంపై గౌరవంతో ఏసీబీ విచారణకు సోమవారం న్యాయవాదితో కలిసి వెళ్లి 45 నిమిషాలు ఎదురుచూశా. లగచర్ల కేసులో

(మిగతా 2వ పేజీలో)

# పిచ్చి తుక్లక్ పాలనను తలపిస్తున్న వైఎస్ఆర్ ఉద్యాన వర్సిటీ ఇంచార్జి విసి పనితీరు

సొంత అభ్యర్థనపై బదిలీ అయిన ఒక శాస్త్రవేత్తను అనంతపురం పరిశోధనా స్థానం నుండి మదనపల్లి పరిశోధనా స్థానానికి బదిలీ, తిరుపతికి సీనియర్ బదిలీ అడుగుతున్నప్పటికి సంవత్సరం గడవక ముందే ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ను తన అభ్యర్తన మేరకు పులివెందుల ఉద్యాన కళాశాల నుండి చీని నిమ్మ పరిశోధన స్థానం తిరుపతికి బదిలీ, ఉద్యాన పరిశోధనా స్థానం అనంతరాజుపేటలో ఇటీవల దాదాపు డెబ్బై లక్షల రూపాయల వ్యాయంతో టిష్యూకల్చర్ ల్యాబ్ ఏర్పాటు చేశారు,కోడూరు పరిసర ప్రాంతం అరటికి ప్రసిద్ధి వేల ఎకరాల్లో రైతులుఅరటి పండిస్తున్నారు అధిక దిగుబడి కోసం టిష్యూకల్చర్ అరటి వెయ్యడానికి రైతులు శ్రద్ద చూపిస్తున్నారు అయితే టిష్యూకల్చర్ ల్యాబ్ ను ఇటీవలే ప్రారంభించారు ఇక టిష్యూకల్చర్ అరటి మొక్కలు సరఫరా చేస్తారన్నా ఆశతో రైతులు ఎదురుచూస్తున్న తారుణంలో టిష్యూకల్చర్ ల్యాబ్లో అనుభవం ఉన్న శాస్త్రవేత్తను ఆకస్మికంగా చినలాటరిపి ఉద్యాన కళాశాలకు బదిలీ చేశారు. మళ్ళీ టిష్యూకల్చర్ అరటి సరఫరా ఆగుతుందని రైతుల ఆశ ఆశగానే మిగులుతుందని రైతులు భావిస్తున్నారు. ఈ బదిలీల్లో అనేక ఆరోపణలు విచారణలు ఎదుర్కొంటూ గతంలో ఏ వైస్ ఛాన్సలర్ కూడా ఒక ప్రొఫెసర్ను తన నడవడిక తెలిసి కనీసం పరిశోధనా స్థానానికి అధిపతిగా కూడా నియమించని వ్యక్తిని ఏకంగా ఒక ఉద్యాన కళాశాలకు అసోసియేట్ డీన్ గా నియమించడం అలాగే అనేకమంది సీనియర్ ప్రొఫెసర్లు ఉన్నప్పటికీ జూనియర్ అయిన ఒక ప్రొఫెసర్ను పులివేందల ఉద్యాన కళాశాలకు అసోసియేట్ డీన్ గా నియమించడం ఏంటని అనేక మంది సీనియర్ ప్రొఫెసర్లు ఇంచార్జి వైస్ ఛాన్సలర్ నిర్ణయాన్ని తప్పుబడుతున్నారు.భార్యభార్తలైన ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఒకరు గుంటూరు పరిశోధన స్థానం నుండి ఇంకొకరు బాపట్ల పరిశోధన స్థానం నుండి అభ్యర్తన పెట్టుకుని కొన్ని నెలల క్రితం పులివెందులలోని పరిశోధన స్థానం మరియు ఉద్యాన కళాశాలకు వచ్చారు అయితే భార్యభర్తలు ఒకే చోట ఉన్నారని కూడా చూడకుండా భర్తను అక్కడే ఉంచి చిన్న పిల్లలున్నా భార్యను మళ్ళీ గుంటూరు పరిశోధనా స్థానానికి బదిలీ చేశారు.ఇదిలా ఉండగా చీని నిమ్మ పరిశోధన స్థానం నందు పని చేస్తున్న ఒక అగ్రానమి శాస్త్రవేత్తను మడకశిర పాలిటెక్నిక్ కళాశాలకు బదిలీ చేశారు సదరు శాస్త్రవేత్త చీని నిమ్మ పరిశోధనా స్థానంలో రిలీవ్ అయ్యి మడకశిర పాలిటెక్నిక్ కళాశాలలో చేరకముందే ఉద్యాన పరిశోధనా స్థానం మదనపల్లెలో పోస్ట్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. కానీ ఉద్యాన విశ్వవిద్యాలయంలో అగ్రానమిస్ట్ కు చీని నిమ్మ పరిశోధనా స్థానంలోగానీ పండ్లు/పూలు పరిశోధనా స్థానంలో గానీ శాస్త్రీయంగా ఎలాంటి పని ఉండదు అయినప్పటికీ కొన్ని సంవత్సరాలపాటు చీని నిమ్మ పరిశోధనా స్థానంలో పనిచేస్తూ చినలాటరిపి ఉద్యాన కళాశాల మరియు అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో విశ్వావిద్యాలయం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు పాఠాలు చెప్పేవారు ఆ క్రమంలో వేల రూపాయలు టి ఏ మరియు డి ఏ తీసుకునేవారు. అగ్రానమిస్ట్ కు ఉద్యాన



పరిశోధన స్థానంలో అగ్రానమీ పోస్ట్ లేకపోయినా శాస్త్రీయంగా పనిలేకపోయినా విశ్వావిద్యాలయం లక్షలు జీతం చెల్లించింది. కళాశాలల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన అగ్రానమిస్ట్ కు కళాశాలకు బదిలీ చేసినట్లు చేసి మళ్ళీ ఉద్యాన పరిశోధన స్థానం నుండి ఉద్యాన శాస్త్రవేత్తను బదిలీ చేసి అగ్రానమిస్ట్ ను పోస్ట్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం వెనుక మతలబ్ ఏంటని అనేకమంది రైతులు ప్రశ్నిస్తున్నారు. అంతేగాక రీజినల్ అకౌంట్స్ ఆఫీస్ తిరుపతిలో అసిస్టెంట్ కంట్రోలర్ గా ఉన్న అధికారి ప్రస్తుత ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఉద్యాన కళాశాలలో అసోసియేట్ డీన్ గా ఉన్నప్పుడు అనేక తప్పుడు బిల్లులు పాస్ చెయ్యలేదని తాను చెప్పినట్లు చెయ్యలేదని వైస్ ఛాన్సలర్ అనుమతి లేకుండా ఎరుప్లేన్ లో ప్రయాణించిన తన అక్రమ టి ఏ బిల్లును తిరస్కరించారని అసోసియేట్ డీన్ అవినీతి పై విశ్వావిద్యాలయానికి ఫిర్యాదు చేసారనే కక్షతో నిజాయితీగా పనిచేసే అధికారిని చినలాటరిపి ఉద్యాన కళాశాలకు పరిపాలనా అధికారిగా బదిలీ చేసి గతంలో అసోసియేట్ డీన్ గా పెట్టిన అనేక తప్పుడు బిల్లులను ఏమీ చూడకుండా పాస్ చేసాడని మరియు తనకు అనుకూలంగా ఉన్నాడని ఉద్యాన కళాశాలలో పరిపాలనా అధికారిగా ఉన్నప్పుడు అనేక అవినీతి ఫిర్యాదులు ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తిని అసిస్టెంట్ కంట్రోలర్ గా బదిలీ చేసుకున్నాడని ఉద్యోగుల నుండి ఆరోపణలు ఉన్నాయి.ఏదేమైనా ఉద్యాన విశ్వవిద్యాలయానికి ఉద్యాన శాస్త్రవేత్తలానే వైస్ ఛాన్సలర్ గా నియమించాలని అలాగాక వ్యవసాయ శాస్త్రవేత్తను వైస్ ఛాన్సలర్ గా డైరెక్టర్లు గా డీన్లుగా నియమిస్తే ఇలాంటి నిర్ణయాలే ఉంటాయని ఈ వివాదాస్పద ఇంచార్జి వైస్ ఛాన్సలర్ను ప్రభుత్వం వెంటనే తొలగించాలని రైతులతో పాటు శాస్త్రవేత్తలు కూడా డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్, బీజేపీ పరస్పర దాడులు

పరస్పర దాడులతో ఘర్షణ వాతావరణం నెలకొనగా, పోలీసులు లాఠీచార్జ్ చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. రాళ్లదాడిలో బీజేపీ ఎస్సీ మోర్చా కార్యకర్త నందు తలకు తీవ్ర గాయమైంది. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ కూడా గాయపడ్డారు. వారిని పార్టీ నేతలు పక్కనే ఉన్న కేర్ ఆస్పత్రికి తరలించారు. అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ ఇమాన్యుయేల్‌కు కూడా గాయాలయ్యాయి. అనంతరం బీజేపీ కార్యాలయానికి కొంత దూరంలో రమేశ్ బిదూరీ దిష్టి‘మ్మను కాంగ్రెస్ కార్యకర్తలు దహనం చేశారు. ఈ ఘర్షణ దాదాపు గంటపాటు కొనసాగింది. అనంతరం ఇరు పార్టీల నాయకులు పరస్పరం ఫిర్యాదులు చేసుకోగా, కేసులు నమోదయ్యాయి. అబిడ్స్ డివిజన్ పోలీసులతోపాటు అదనపు పోలీసు బలగాలు పలువురిని అదుపులోకి తీసుకొని అక్కడి నుంచి పంపించేశాయి.

### గాంధీభవన్ ముట్టడికి బీజేపీ కార్యకర్తలు

తమ పార్టీ కార్యాలయంపై దాడికి ప్రతిగా బీజే పీ కార్యకర్తలు గాంధీభవన్‌కు చేరుకొని బారి కేడ్లు తొలగించి ముట్టడికి ప్రయత్నించారు. దీంతో పోలీసులు కల్పించుకొని వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులతో బీజేవైఎం కార్యకర్తలు వాదనకు దిగారు. అక్కడే రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కొందరు బీజేపీ కార్యకర్తలు అక్కడున్న కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీలను చించేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొందరు హెల్మెట్‌లను గాన్యదీభవన్‌పైకి విసి రారు. ఈ దాడిలో మీడియా ప్రతినిధులకు త్రుటిలో ప్రమాదం తప్పింది. దీంతో గాందీభవన్ వద్ద మరోసారి ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### రేవంత్‌రెడ్డి సంజాయిషీ ఇవ్వాలి: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్

బీజేపీ కార్యాలయంపై దాడి ఘటనకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి సంజాయిషీ ఇవ్వాలని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ తలుచుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్ల మీద తిరగలేరని ఒక ప్రక టనలో హెచ్చరించారు. దాడుల విషయంలో బీజేపీ మరో నిర్ణయం తీసుకుంటే రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య ఎదురవుతుందని హెచ్చరించారు. పోలీసులను వెంట తీసుకొని బీజేపీ కార్యాలయ మెయిన్ గేటు వద్దకు వచ్చి బీజేపీ కార్యకర్తలపై, పార్టీ ఆఫీసుపై కర్రలు, రాళ్లతో దాడిచేయడం దుర్మార్గమన్నారు. ‘కాంగ్రెస్ కార్యకర్తలు, గూండాలు దాడి చేస్తున్నా పోలీ సులు ప్రేక్షకపాత్ర వహించారు. దీనిపై హైదరాబాద్ పోలీసు కమిషనర్ స్పందించాలి’అన్నారు.

### మేం తలుచుకుంటే..: కేంద్ర మంత్రి బండి సంజయ్

బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే గాందీభవన్ సహా కాంగ్రెస్ కార్యాలయాల పునాదులు కూడా మిగలవని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని అధికార పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. తప్పుడు వ్యాఖ్యలు ఎవరు చేసినా ఖండించాల్సిందే.. అంతేగాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు.

### సీఎం బాధ్యత వహించాలి: లక్ష్మణ్

ఈ దాడులకు సీఎం రేవంత్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ పూర్తి బాధ్యత వహించాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ‘ఇలాంటి గూండా రాజకీయాలు సాగవు.. మిస్టర్ రేవంత్‌రెడ్డి ఖబడ్దార్. చిల్లర రాజకీయాలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ఈ ఘటన వెనుక రేవంత్ కుట్ర దాగుంది’అని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. బీజేపీ కార్యాలయంపై గూండాలు, రౌడీషీటర్లు కాంగ్రెస్ కార్యకర్తల ముసుగులో దాడి చేశారని, ఈ దాడికి సీఎం రేవంత్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ బాధ్యత వహించాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. పార్టీ కార్యాలయాల మీద దాడిచేసే సంస్కృతి సిగ్గుచేటని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు విమర్శించారు.

# సుప్రీంలో న్యాయపోరాటం

పట్నం నరేందర్‌రెడ్డి ఇవ్వని స్టేట్‌మెంట్‌ను కూడా ఇచ్చినట్లుగా మీడియాకు లీకులు ఇచ్చారు. దీనిని దృష్టిలో పెట్టుకుని న్యాయవాదుల సమక్షంలో విచారణ జరగాలని కోరుకుంటే నా హక్కులకు భంగం వాటిల్లేలా చేశారు. న్యాయవాదుల సమక్షంలోనే ఏసీబీ విచారణ జరగాలని కోరుతూ హైకోర్టుకు వెళ్తున్నా. ఏసీబీ తప్పుడు ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయమంటూ నేను వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేస్తే నాకు ఉరిశిక్ష వేసినట్లుగా కాంగ్రెస్ నాయకులు చంకలు గుద్దుకుంటున్నారు.

### బ్రోకర్లు, దొంగలకు అవినీతే కన్పిస్తుంది

ఫార్ములా–ఈ వ్యవహారంలో అసెంబ్లీ సమావేశాల్లో చర్చ పెట్టకుండా సీఎం పారిపోయాడు. రేవంత్.. మొగోడైతే తన జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో ప్రత్యక్ష చర్చ పెట్టాలి. అవినీతిపరులు, రూ.50 లక్షల సంచులతో దొరికిన బ్రోకర్లు, దొంగలకు ప్రతి పనిలో అవినీతి కనిపిస్తుంది. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా నా మీద లొట్టపీసు కేసు పెట్టి చిట్టినాయుడు పైశాచిక, శునకానందం పొందుతున్నాడు. సీఎం నోట వచ్చేది వేదవాక్కులు, సీఎం ఆఫీసు నుంచి వచ్చే లీకులు సూక్తులు కాదు. దుర్మార్గుల నుంచి చట్టపరమైన రక్షణ కోరితే కాంగ్రెస్ నేతలు ఆగమవుతున్నారు. కొందరు మంత్రులు న్యాయమూర్తుల తరహాలో శిక్షలు వేస్తున్నారు..’అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### నేను అణాపైసా అవినీతికి పాల్పడలేదు

‘ఫార్ములా –ఈ రేస్‌లో అణాపైసా అవినీతి జరగలేదు. నేను అణాపైసా అవినీతికి పాల్పడలేదు. హైకోర్టు విచారణకు మాత్రమే అనుమతించింది, కుంభకోణం అని ఎక్కడా చెప్పలేదు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్, మేఘా ఇంజనీరింగ్ కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరిట రూ.4,600 కోట్లు పనులు పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి మేఘా సంస్థ ఎలక్టొరల్ బాండ్లు ఇవ్వడం క్విడ్ ప్రోకో కిందకు వస్తుందా లేదా మంత్రి పొంగులేటి చెప్పాలి. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు నీటి తరలింపు, మూసీ సుందరీకరణ పనులు కూడా మేఘా సంస్థకు ఇస్తున్నట్లు సమాచారం వ చ్చి%శీ%ది. ఓ కాంట్రాక్టర్ మంత్రి, ఓ బ్రోకర్ ముఖ్యమంత్రి దీనికి సమాధానం చెప్పాలి..’అని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి బీజేపీ రక్షణ కవచంగా నిలుస్తోందని విమర్శించారు.

### కేటీఆర్ నివాసానికి పార్టీ నేతలు

కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో బీఆర్ఎస్ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు, బీఆర్ఎస్



ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పలువురు నేతలు, కార్యకర్తలు కేటీఆర్ నివాసానికి చేరుకున్నారు. ఎమ్మెల్సీ కవిత కూడా అక్కడికి చేరుకుని పార్టీ నేతలతో మాట్లాడారు. పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ గుప్తా నేతృత్వంలోని బీఆర్ఎస్ లీగల్ టీమ్‌తో కేటీఆర్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. 35 పేజీల కోర్టు తీర్పును లీగల్‌టీమ్ అధ్యయనం చేయడంతో పాటు హైకోర్టులో కేటీఆర్ తరఫున వాదించిన సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థ దవేతో ఫోన్‌లో చర్చించారు. ఏసీబీ, ఈడీ తాజా నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించాలని న్యాయవాదులు సూచించినట్లు సమాచారం.

### ఇంతకంటే బలంగా తిరిగి వస్తా: కేటీఆర్

‘నా మాటలు గుర్తు పెట్టుకోండి.. ఈ ఎదురుదెబ్బ నుంచి ఇంతకంటే బలంగా తిరిగి వస్తా. మీ అబద్ధాలు నన్ను పడగొట్టలేవు. మీ విమర్శలు నా స్థాయిని తగ్గించలేవు. నా లక్ష్యాన్ని మీ చర్యలు అడ్డుకోలేవు. మీ అరుపులు, పెఢ‘బ్బలు నా గొంతు నొక్కలేవు. నేటి అడ్డంకులే రేపటి విజయానికి బాటలు వేస్తాయి. నిజం ఎప్పటికైనా గెలిచి తీరుతుంది. ప్రపంచమంతా త్వరలో దీనిని చూసి తీరుతుంది. మన న్యాయ వ్యవస్థపై నాకు అచంచల విశ్వాసం ఉంది. సత్యం కోసం నా పోరాటం కొనసాగుతుంది..’అని కేటీఆర్ ‘ఎక్స్’వేదికగా పేర్కొన్నారు.

## మరో పార్టీ సింబల్ తెలియని నియోజకవర్గం నాది: సీఎం చంద్రబాబు

తీసుకొచ్చాం. ఇక్కడ నా పీఏ, కడా అధికారులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారు. నేను ఎమ్మెల్యేగా చేయాల్సిన బాధ్యతలను వారు నాకు ఎప్పటికప్పుడు తెలియజేస్తుంటారు. తద్వారా బాధితుల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తాను. ఇక ప్రభుత్వ సమస్యలన్నీ PGRSకు వెళతాయి. గ్రీవెన్స్ , భూ సమస్యలు, సీఎంఆర్‌ఎఫ్ వంటివి ప్రభుత్వం చూస్తుంది.

### టీడీపీ కార్యకర్తలను ఎంటర్ ప్రెన్యూర్లుగా తయారుచేస్తాం

పార్టీని తమ భుజాలపై మోస్తున్న కార్యకర్తలను ఎంటర్ ప్రెన్యూర్లు గా తయారుచేస్తాం. టీడీపీ సభ్యత్వాలు కోటికి చేరువగా రావడం సంతోషాన్నిస్తోంది. టీడీపీకి కార్యకర్తలే బలం. కష్ట సమయంలో పార్టీకి అండగా నిలబడ్డ కార్యర్తలను కుటుంబసభ్యుల్లా చూసుకుంటున్నాము. ప్రతి కార్యకర్తకు రూ. 5 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నాము. వారి పిల్లల చదువులు, ఉద్యోగ, ఉపాధికి ఆర్థిక చేయూత అందిస్తున్నాము. పార్టీకి సేవ చేసిన వారందరికీ న్యాయం చేస్తాము. పార్టీ కార్యకర్తలకు ఆమోదయోగ్యమైన వారికే పదవులు ఇస్తాము.

### వ్యవస్థలను నాశనం చేసి పోయారు

గత పాలకులు రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. అప్పులకుప్పగా రాష్ట్రాన్ని మార్చేశారు. అరాచక పాలనను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధించారు. జైలు పాల్జేశారు. చివరకు మీడియా ప్రతినిధులపైనా కేసులు పెట్టారు. ఒక ఆర్డర్ తెచ్చి మీడియాపై కేసులు ఎత్తేస్తాం. భూములకు సంబంధించిన ఫైళ్లన్నీ తారుమారు చేసిన ఘనులు వైసీపీ నేతలు. భూములను కబ్జా చేసేశారు. రెవెన్యూ సదస్సుల్లో ఆ దస్త్రాలన్నింటినీ సరిదిద్దుతున్నాం. యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు తీసుకొస్తున్నాం. రాష్ట్రంలో కరవును పారద్రోలి, నీటి భద్రత కల్పించేందుకు గోదావరి పెన్నా నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టాము. గోదావరి జలాలను రాయలసీమకు తీసుకొస్తాను. ఆపై కుప్పానికీ నీరు అందిస్తాను. అలాగే హంద్రినీవా పనులను జూన్ కల్లా పూర్తి చేసి కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొస్తాను” అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

## కొత్త మెట్రోలకు ఏప్రిల్‌లో టెండర్లు

ఉంచుకోవాలన్నారు. ఎలైన్‌మెంట్ రూపొందించే సమయంలోనే క్షేత్ర స్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలని చెప్పారు. మేడ్చల్ మార్గంలో జాతీయ రహదారిపై ఇప్పటికే ఉన్న మూడు ఫ్లైఓవర్‌లను దృష్టిలో ఉంచుకుని మెట్రో లైన్ తీసుకెళ్లాలని సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని సాధ్యమైంతన త్వరగా ప్రారంభించాలని కూడా అధికారులను సీఎం ఆదేశించారు.

### శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకేచోట ప్రారంభం కావాలి

శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకేచోటు నుంచి ప్రారంభమయ్యేలా చూడాలని, అక్కడ అధునాతన వసతులు, భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారీ జంక్షన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆయా ప్రాంతాల వారు ప్రతి పనికి నగరంలోకి రానవసరం లేకుండా అక్కడే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఆ జంక్షన్‌ను అభివృద్ధి చేయాలన్నారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) కింద రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల కమిషనర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.



## సాగర్ ఆయకట్టు పెంచుతాం

### సమీక్షలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్: నాగార్జునసాగర్ డ్యామ్ స్పిల్‌వేకి పడిన గుంతలను పూడ్చివేసి ప్రాజెక్టును పటిష్టపరిచి.. దాని కింద ఆయకట్టు పెంపుదలకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. డ్యామ్ మరమ్మతులపై ఐఐటీ రూర్కీ నిపుణులతో అధ్యయనం జరిపించాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. సాగర్ కెనాల్ నెట్‌వర్క్‌కు సైతం మరమ్మతులు నిర్వహించాలని సూచించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రాజెక్టుల పనుల పురోగతిపై మంగళవారం ఆయన జలసౌధలో కాంగ్రెస్ సీనియర్ నేత కె.జానారెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు.

### చిన్న లిఫ్టులతోనే అధిక ప్రయోజనం

రాష్ట్రంలో ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఐడీసీ) పరిధిలోని 334 చిన్న ఎత్తిపోతల పథకాలు కింద 4,69,138 ఎకరాల ఆయకట్టు ఉండగా.. కొన్ని లిఫ్టులు పూర్తిగా, మరి కొన్ని పాక్షికంగా పనిచేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపా రు. పూర్తి సామర్థ్యంతో సాగునీటి సరఫరా చేసేలా ఈ లిఫ్టులను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. చిన్న ఎత్తిపోతల పథకాలే రైతులకు ప్రయోజనం చేకూర్చుతాయని, వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నెల్లికల్లు ఎత్తిపోతల పథకం తొలి దశ పనులను సత్వరం పూర్తి చేసి వచ్చే ఖరీఫ్ నాటికి ఆయకట్టుకు నీళ్లు అందించాలని ఆదేశించారు. రూ.664.8 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయితే 24,624 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు లభిస్తుందని తెలిపారు. ఖరీఫ్ నాటికి ప్రాజెక్టు తొలి దశ పనులు పూర్తి చేసి 7,600 ఎకరాలకు నీరందించాలని ఆదేశించారు.

### లోలెవల్ కాల్వకు మహర్దశ

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులో భాగమైన హైలెవల్, లోలెవల్ కాల్వల మధ్య 15 కి.మీల లింక్ కాల్వ నిర్మాణం విషయంలో ముందుకు వెళ్లాలని మంత్రి ఉత్తమ్ నిర్ణయించారు. మేడవార్మ్, పోతునూరు, సంగారం, పెద్దవూర, తుంగతుర్తి చెరువులను అనుసంధానం చేస్తూ లింక్ కాల్వను నిర్మిస్తామని చెప్పారు. రూ.62.26 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న లింక్ కాల్వ నిర్మాణానికి 65.02 ఎకరాల భూసేకరణ జరపాల్సి ఉండగా, ఇప్పటికే 43.31 ఎకరాల సేకరణ పూర్తయ్యిందని, తక్షణమే టెండర్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రూ.125 కోట్ల అంచనా వ్యయంతో 0%–%63 కి.మీల లోలెవల్ కాల్వ లైనింగ్ పనులను చేపడుతామని తెలిపారు. అదనంగా లోలెవల్ కాల్వకు సంబంధించిన డీ%–%1 నుంచి డీ%–%27 వరకు డిస్ట్రిబ్యూటరీలకు 60 మి.మీల మందంతో కాంక్రీట్ లైనింగ్ వేసి కాల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరిస్తామని చెప్పారు. 90.43 కి.మీల పొడవైన ఈ డిస్ట్రిబ్యూటరీల లైనింగ్‌కు రూ.42.26 కోట్లతో అంచనాలు సిద్ధం చేశామని వెల్లడించారు. ఫ్లడ్ ఫ్లో కాల్వగా పేరొందిన లోలెవల్ కెనాల్ 80 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తోందని చెప్పారు. నాగార్జునసాగర్, మిర్యాలగూడ, నల్లగొండ నియోజకవర్గాల్లోనే 50 వేల ఎకరాలకు నీరందిస్తోందని తెలిపారు. 19 చిన్న ఎత్తిపోతల పథకాల ద్వారా మరో 30 వేల ఎకరాలను స్థిరీకరిస్తుందని వివరించారు. అనుమలవారిగూడెం వద్ద శశిలేరు వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి మంత్రి అనుమతిచ్చారు. సాగర్ పరిధిలోని 39 ఐడీసీ లిఫ్టులకు మరమ్మతులు చేసి పునరుద్ధరించాలని ఆదేశించారు. సమీక్షలో నల్లగొండ ఎంపీ కె.రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు జయవీర్ రెడ్డి, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ పాల్గొన్నారు.



## ప్రైమ్ 9టీవీ క్యాలెండర్ను ఆవిష్కరించిన సిఐ కొండారెడ్డి ఎస్ఐ రవీంద్రబాబు

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 7 లక్కిరెడ్డిపల్లి సిఐ కొండారెడ్డి ఎస్ఐ రవీంద్రబాబు ప్రైమ్ 9 టీవీ క్యాలెండర్ను నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా ఆవిష్కరణ కార్యక్రమం లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ నందు జరిగినదిఈ కార్యక్రమంలో సిఐ కొండారెడ్డిని ఎస్సై రవీంద్ర బాబును ఎలక్ట్రానిక్ మీడియా వారు శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో కావలి ఆంజనేయులు, గోవిందు శ్రీకాంత్, ధన కుమార్, రౌతు శివశంకర్, చిన్న పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ముక్కోటి ఏకాదశి కి ముస్తాబ వుతున్న కంబారాయిని కొండ దేవస్థానం

రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 7



కడప రాయచోటి ప్రధాన రహదారిలో టోల్గేట్ వద్ద కంబారాయిని కొండపై వెలసిన శ్రీ మహావిష్ణువు దేవాలయం నందు ముక్కోటి ఏకాదశి ( వైకుంఠ ఏకాదశి ) వేడుకలకు భారీ ఎత్తున ముస్తాబు చేస్తున్నారు ఏకాదశి రోజున సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, గరుడోత్సవం చండీయాగం, సుదర్శన యాగం, చక్రస్నానం, కళ్యాణ మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి నాడు వేడుకలు చాలా ఘనంగా నిర్వహిస్తారు శ్రీ వైకుంఠధారి శ్రీదేవి భూదేవి సహిత శంకు చక్రాధి, సర్వలోక కళ్యాణ ప్రదాత భక్తాభిష్ఠ పల ప్రదాత సర్వమంగళ కారుడైన నిత్యం భక్తులతో దీప దూప నైవేద్యాలతో విశేష యజ్ఞ యాగాదు లతో పూజలు అందుకుంటున్న భక్తుల కొంగుబంగారమై న మహావిష్ణు దేవాలయం నందు వైకుంఠ ఏకాదశి వేడుకలు పటిష్టంగా అత్యంత వైభవంగా జరుగుతున్నాయి గురువారం నాడు గంగాపూజ గోపూజ యాగశాల ప్రవేశం శ్రీ మహాగణపతి పూజ మాతృక పూజ పంచగవ్య ప్రయోజనము రక్షాబంధనము అఖండదీప్ ఆరాధన ప్రధాన దేవతల కలశ స్థాపన ఆరాధనా ఉత్సవ మూర్తులకు అష్టోత్తర అభిషేకం నైవేద్యం మంగళహారతి జరుగును సాయంకాలం ప్రదోష పూజలు ధ్వజారోహణం అగ్ని ప్రతిష్టంబనా విశేష గణపతి హోమం మహా సుదర్శన యాగం నవగ్రహ వాస్తు సర్వతో మండల హోమం ఆవాహిత దేవి దేవతల హోమం మహా నైవేద్యం మంత్రపుష్పం చతుర్వేది సృష్టి మంగళహారతి ఉంటుంది పదవ తేదీ శుక్రవారం తెల్లవారుజామున మూలమూర్తులకు ఉత్సవం సుప్రభాత సేవ విశేషాలంకరణ 6 గంటల నుంచి ఉత్తర ద్వారా మహావిష్ణు దర్శనం విష్ణు సహస్రనామ పారాయణం చండీ సప్తపది వాహనంపై బ్రహ్మాండ నాయకుడైన శ్రీవారి గరుడసేవ మహోత్సవం జరుగును 11వ తేదీ శనివారం ఉదయం ప్రాతః కాల పూజలు దీక్ష హోమం మూలమూర్తులకు మంగళ స్నానాలు విశేష అలంకరణ అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మహా విష్ణు కళ్యాణం మహోత్సవం జరుగును తర్వాత చక్రస్నానం మంగళహారతి వంటి కార్యక్రమాలు జరుగును ఈ వేడుకలకు ప్రక్కనున్న జిల్లాలనుంచి కూడా మహావిష్ణువు భక్తులు వస్తారు ఈ కార్యక్రమాలన్నింటినీ గ్రామ సర్పంచ్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బసిరెడ్డి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నాడు

## ముటుకూరులో అంగరంగ వైభవంగా బాలనాగేంద్ర స్వామి, అమ్మవారి జ్యోతి దర్శనం తిరునాళ్ళ మహోత్సవం





జనసముద్రంన్యూస్, దుర్గి, జనవరి 7.



పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ హరిహర బాల నాగేంద్ర స్వామి మరియు అమ్మవారి జ్యోతి దర్శనం తిరునాళ్ల మహోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివార్లను అందంగా అలంకరించారు. భక్తుల అధిక సంఖ్యలో హాజరై స్వామివార్లను దర్శించుకొని వారి యొక్క మొక్కులను తీర్చుకున్నారు. మహిళలు పుట్టలో పాలు పోసి బాల నాగేంద్ర స్వామికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.



## అనీల్ కుమార్ రెడ్డి ని ఘనంగా సన్మానించిన కండ్లకుంట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి, జనవరి 7.సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి కండ్లకుంట మోడల్ స్కూల్ కు పేరు తీసుకుని వచ్చిన అనిల్ కుమార్ రెడ్డిని కండ్లకుంట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది ఘనంగా సన్మానించారు. కండ్లకుంట గ్రామానికి చెందిన అనీల్ కుమార్ రెడ్డి 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు కండ్లకుంట మోడల్ స్కూల్ లో చదివాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గాలంకి సుమంత్ మరియు సిబ్బంది మంగళవారం ఉదయం ప్రార్థన సమయంలో అనీల్ మరియు తల్లి అనురాధ లను ఘనంగా సత్కరించి అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తండ్రి లేకపోయినా తల్లి అనురాధ వ్యవసాయం, పొలం పని చేసి,కష్టపడి చదివించారని, అలానే విద్య నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు రుణపడి ఉంటానని మాట్లాడారు. తల్లి అనురాధ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధన, క్రమ శిక్షణ, కష్టపడి పని చేసే మనస్తత్వం ఉద్యోగం సాధించడం లో అని చెబుతూ భావోద్వేగానికి గురి అయ్యారు. ప్రిన్సిపాల్ గాలంకి సుమంత్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి బాగా చదివి, ప్రతీ ఊరు నుండి ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. తెలుగు ఉపాధ్యాయులు కృష్ణతేజ మాట్లాడుతూ తల్లిదండ్రులకు పిల్లలు జన్మించినప్పుడు కాదు పుత్రులు ప్రయోజకులు అయి సమాజానికి ఉపయోగపడినప్పుడే నిజమైన ఆనందం కలుగుతుంది అని పద్యం, శ్లోకంల తో శుభాకాంక్షలు అందజేశారు. ఆంగ్ల ఉపాధ్యాయులు సుజాత మాట్లాడుతూ 6వ తరగతి నుండి 12 వ తరగతి వరకు ఉన్న విషయాలే పోటీ పరీక్షలకు గొప్ప పునాది. కావున పునాది గట్టిగా వేసుకోవాలని చెప్పారు. ఈసందర్భంగా విద్యార్థులందరూ అనీల్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాల్లో జనవరి నెలాఖరుకల్లా...రోడ్ల నిర్మాణాలు పూర్తి:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి.07. గ్రామాల్లో జనవరి నెలాఖరుకల్లా...రోడ్ల నిర్మాణాలు పూర్తి:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రామురూ.23కోట్లతో జరుగుతున్న రోడ్ల నిర్మాణాలపై సమీక్షించిన ఎమ్మెల్యే...కొత్త సంవత్సరంలో ఆర్%ఁ%బి. ..రహదారుల అభివృద్ధిపై దృష్టి...గుడివాడ జనవరి07:గుడివాడ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనులు జనవరి నెలాకరు కల్లా పూర్తి అవుతాయని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియచేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనులపై.. గుడివాడ టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో.. పంచాయతీరాజ్ శాఖ అధికారుల తో, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం ఉదయం సమీక్షించారు. ఈ సందర్భంగా రోడ్ల అభివృద్ధి మరియు నిర్మాణ పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఎం ఎన్ ఆర్ జి ఎస్ జరుగుతున్న నిర్మాణ పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని అధికారులకు ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణ నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. డోకిపర్రు - నిడమోలు రహదారి నిర్మాణం ఆలస్యంపై జిల్లా కలెక్టర్ బాలాజీ తో ఎమ్మెల్యే రాము ఫోన్లో మాట్లాడారు. నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు... ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ.... లక్ష్యాలకు అనుగుణంగానే నియోజకవర్గంలో సీసీ రోడ్లు మరియు బీటీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలియచేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 23 కోట్ల ఎం ఎన్ ఆర్జిఎస్ నిధులతో జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని ఎమ్మెల్యే రాము వెల్లడించారు. అనేక గ్రామాల్లోని ప్రధాన రహదారుల్లో గుంతలు పూడ్చివేత పనులు కూడా



శరవేగంగా జరుగుతున్నాయన్నారు. సమీక్ష కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ డీఈ బి.రవికుమార్, ఏఈలు వల్లభనేని సూరిబాబు, జె. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## రెంటచింతల మండలం తుమ్మకోట గ్రామంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి శాఖను ప్రారంభించిన మాచర్ల శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి

జనసముద్రం న్యూస్ మాచర్ల రూరల్ జనవరి 7.

స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాల సందర్భంగా (06.01. 2025) సోమవారం రాత్రి పల్నాడు జిల్లా రెండుచింతల మండలం తుమ్మూరు కోట గ్రామంలో కూడా శ్రీ రామకృష్ణ సేవా సమితిని ప్రారంభించినట్లు శ్రీరామకృష్ణ సేవా సమితి మాచర్ల అధ్యక్షుడు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. విజయవాడ రామకృష్ణ మిషన్ స్వామీజీల యొక్క ఆదేశాల మేరకు రామకృష్ణ, శారదా మాత, స్వామి వివేకానంద యొక్క భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ముఖ్యంగా గ్రామాల్లోకి తీసుకెళ్లేందుకు ఈ యొక్క సేవాసముతులను ఏర్పాటు చేస్తున్నట్లు గోవింద రెడ్డి తెలిపారు. ముఖ్యంగా స్వామి వివేకానంద కళలు కన్నా నవభారత నిర్మాణం జరగాలంటే స్వామి వివేకానంద భావాలను యువకులలో నింపేందుకు మరియు సర్వీస్ టు మ్యాన్ ఈజ్ సర్వీస్ టు గాడ్, మానవసేవయే మాధవ సేవ అన్న స్వామి వివేకానంద సిద్ధాంతాన్ని అమలు చేయుటకు ఈ యొక్క సేవాసమితులను ప్రారంభిస్తున్నట్లు గోవింద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి ముందుగా తుమ్మకోట గ్రామ ప్రజలతో కలిసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి, అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు గ్రామ ప్రజలందరు కూడా ఈ సేవా సమితి ఏర్పాటు చాలా శుభకార్యంగా పరిగణించాలని, అందరూ కలిసికట్టుగా కుల,మతా, భాష, వర్ణ, లింగ బేధం లేకుండా అందరూ ఐక్యంగా ఉండి సేవాసమతులు యొక్క సహకారంతో గ్రామాభివృద్ధికి ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. తుమ్మకోట శ్రీ రామకృష్ణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులుగా బోలక రామయ్య గౌరవాధ్యక్షులుగా దాస్యం శ్రీనివాసరావు, షేక్ సాయి బాబా, గండ్రకోట వెంకటేశ్వరరావు సేవా సమితి అధ్యక్షునిగా పోతుగంటి నాగేశ్వరరావు,సెక్రటరీగా పొట్ల గురవయ్య, జాయింట్ సెక్రటరీగా పి. సైదయ్య, కోశాధికారిగా సిహెచ్ అంకారావు, కోట్ల శ్రీనివాసరావు, ఉప కోశాధికారిగా పోట్ల వెంకయ్య నియమితులయ్యారు.రామకృష్ణ మిషన్ విజయవాడ స్వామీజీల యొక్క ఆదేశానుసారం



నడుచుకుంటామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మెట్టు గోవింద రెడ్డి యొక్క ఆదేశానుసారం, ఆయన యొక్క సహాయ సహకారములతో మా తుమ్మకోట గ్రామంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఏర్పాటు చేయటం చాలా ఆనందంగా ఉందని ఆయన యొక్క సూచనలతో సలహాలతో స్వామిజి యొక్క ఆదేశాలతో సేవాసమితిని అన్ని విధాలుగా ముందంజలో ఉంచి గ్రామాభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల శ్రీ రామకృష్ణ సేవా సమితి ఉపాధ్యక్షులు గండ్రకోట శివసుందర ప్రసాద్, సభ్యులు విరువంటి శ్రీనివాసరావు, చంద్ర రావు, రామాంజి, తుమ్మకోట శ్రీ రామకృష్ణసేవా సమితి సభ్యులు నీల హరి గోపాల్, ఎస్.కె మస్తాన్వలి, రాయపాటి రమణమ్మ, నల్లబోతుల ధనమ్మ, భూలక్ష్మి, పలుసూరి కొండలు, నల్ల బోతుల చిన్న పిచ్చయ్య ,పి సైదయ్య, దుర్గాప్రసాద్, బి నాగ శేషు, వి. వెంకటేశ్వర్లు, కే రఘు పవన్ , నవులూరి నాగలింగాచారి, ఎస్ కృష్ణమూర్తి, ఎం లింగేశ్వర రావు, కర్నాటి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న హుండీ ఆదాయం రూ 3కోటి 85లక్షల 61లక్షల 549లు



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జనవరి 7ద్వారకాతిరుమలజి శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి హుండీల ద్వారా భారీ ఆదాయం సమకూరింది. స్థానిక ప్రమోద కళ్యాణ మండప ఆవరణలో మంగళవారం ఉదయం ఆలయ ఇన్చార్జి ఈ వో వేంద్ర త్రినాధ రావు ఆధ్వర్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు నడుమ దేవాలయ సిబ్బంది హుండీల లెక్కింపు నిర్వహించారు. గడచిన 40 రోజులకు గాను జరిగిన ఈ హుండీ లెక్కింపు లో శ్రీ వారికి నగదు రూపేణ రూ3,85,61,549లు ఆదాయం లభించినట్లు ఆలయ ఇన్చార్జి ఈవో త్రినాధ రావు తెలిపారు.అలాగే భక్తులు సమర్పించిన కానుకల రూపేనా 383 గ్రాముల బంగారం,



12-008 కేజీల వెండి లభించినట్లు , పేర్కొన్నారు. పాత నోట్లు 500(23), 1000(4), 2000(7), అలాగే 20 విదేశీ కరెన్సీ సైతం హుండీలో ద్వారా లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ క్రమంలో అన్ని విభాగాల సూపర్డెంట్లు, ఆలయ సిబ్బంది, సేవకులు, పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి సేవలు ఎనలేనివి.

### పలు సేవా కార్యక్రమాలలో ముందుంటున్న రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల.



జన సముద్రం న్యూస్ మాచర్ల జనవరి 7.పలు సేవా కార్యక్రమాలలో రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ముందు ఉంటూ నేడు రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి ఆధ్వర్యంలో ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్ బాలయ్య , వేణు ప్రధానోపాధ్యాయిని సఖినా బేగం అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన కార్యక్రమంలో ఎస్.కే. బి. ఆర్. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, దుర్గి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు సుమారు 400కు పైగా మధ్యాహ్న భోజనానికి అవసరమగు స్టీల్ ప్లేట్లను ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కళాశాల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని రోటరీ 3150 డిప్యూటీ గవర్నర్ కొండవీటి రామకోటయ్య



తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్, విద్యార్థుల హాజరుతోపాటుగా ఉత్తీర్ణత శాతం కూడా పెరుగుతుందని, ప్రోగ్రాం కన్వీనర్ నాగుర్ వలి, ప్రెసిడెంట్ కొండవీటి కృష్ణకుమారి, సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సత్య ప్రసాద్,రాధ, ఇక్కుర్తి శంకర్, ఆలేటి కోటేశ్వరరావు, మస్తాన్ వలి, బంగారు బాబు, కర్నాటి శ్రీనివాసరావు,చిట్టేటి నాగేశ్వరరావు , ఇక్కుర్తి కనక శ్రీ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని కాయలు తిని పిల్లలకు అస్వస్థత

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధిజీలుగుమిల్లి మండలానికి చెందిన చిన్నారులు గుర్తు తెలియని చెట్టు కాయలు తిని అస్వస్థతకు గురయ్యారు. మండలంలోని తపస్సుగూడెం గ్రామానికి చెందిన చిన్నారులు లిఖిత వర్ధన్ (2), విహాన్ (2)లు ఇంటి సమీపంలో ఆడుకుంటూ ఆ కాయలు తిన్నారని తల్లిదండ్రులు తెలిపారు. గమనించిన తల్లిదండ్రులు తొలుత జీలుగుమిల్లి, అక్కడి నుంచి జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించగా చికిత్స అనంతరం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు.



## ఎమ్మెల్యే జయరాం ని, పామిడి ఇంచార్జ్ ని కలిసిన, పామిడి టిడిపి నాయకులు

జనసముద్రం న్యూస్ జనవరి 07 ( పామిడి ) గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ను మంగళవారం రోజున వారి స్వగృహం ఆలూరు నందు,పామిడి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ టీడీపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల ప్రభాకర్ చౌదరి, రాష్ట్ర రైతు సంఘం నాయకుడు బొల్లు శ్రీనివాస రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ జింకల సంజీవ కుమార్, కరూరు శివ శంకర్ హాజరయ్యారు.

## లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను వెంటనే ఇవ్వాలి : మేకపోతుల శ్రీనివాసరెడ్డి.

జనసముద్రం న్యూస్ మాచర్ల జనవరి 7.



అసంపూర్తిగా ఉన్న టిట్కో ఇళ్ల ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి లబ్ధిదారులకు వెంటనే అందించాలని సిపిఐ మాచర్ల ఏరియా సెక్రెటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కొమెర వీరాస్వామి భవన్ లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాటి చంద్రబాబు ప్రభుత్వంలో టిడ్కో ఇండ్లు 70% పూర్తయ్యాయని, 2019 తర్వాత మాజీ సీఎం జగన్ వాటిని పూర్తిగా విస్మరించాడన్నారు. తర్వాత 2024 ఎన్నికల ముందు నాటి ప్రతిపక్ష నేతగా నేటి సీఎం చంద్రబాబు తాము అధికారంలోకి రాగానే అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇండ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు ఇస్తానన్న హామీ 7 నెలలు గడిచినా అమలుకు నోచుకోవడం లేదన్నారు. అదేవిధంగా ఇల్లు లేని నిరుపేదలకు పట్టణాలలో 2 సెంట్లు గ్రామాలలో 3 సెంట్ల స్థలాన్ని కేటాయించి, వాటి నిర్మాణాలకు రూ.5 లక్షల చొప్పున కేటాయించి, సీఎం చంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటమే లక్ష్యం మంటూ ప్రగల్బాలు పలికే పార్టీల నాయకులు ఆ తర్వాత మాట తప్పడం అలవాటుగా మారిందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి టిట్కో ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని, లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపట్టక తప్పదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## పోలవరం శాసనసభ్యులు చిర్రీ బాలరాజు పుట్టిన రోజు వేడుకఆహ్వానం

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

పోలవరం శాసన సభ్యులు కూటమి ఎంఎల్ఏ గౌరవనీయులు చిర్రి బాలరాజు పుట్టిన రోజు వేడుక(జనవరి 8 బుధవారం)నాడు జీలుగుమిల్లీ మండలం బర్రింకలపాడు గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది.నియోజకవర్గం లోని కూటమి నాయకులు,అధికారులు,అన్ని శాఖల ఉద్యోగస్తులు,వర్తక సంఘంలు,వివిధ పార్టీల నాయకులు,ప్రజలు అందరు తప్పకుండా రాగలరు..ఎం ఎల్ ఏ పుట్టిన రోజు వేడుకలు సంధర్బంగా క్రీడాకారులకు ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ , ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ పలు ఎంఎల్ఏ గార్ల చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం ఉంటుంది.అనంతరం విందు కార్యక్రమం కలదు.





## ఓం శక్తి బృందం గొప్పగా అన్నదానం

జనసముద్రం న్యూస్ జనవరి 7 చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గ బంగారుపాళ్యం మండలంపూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని ముంగరమడుగు గ్రామంలో ఓం శక్తి బృందం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముంగరమడుగు ఓం శక్తి బృందం అన్నదాన కార్యక్రమాన్ని గొప్పగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముంగరమడుగు ఓం శక్తులు మరియు పరిసర గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని దేవుడికి పూజలు అభిషేకాలు నిర్వహించారు కార్యక్రమంలో ముంగరమడుగు చెందిన వి బాలాజీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు



## వరిగడ్డి వామి దగ్ధం.

పుల్లల చెరువు,జనవరి 7 జన సముద్రం న్యూస్.

ప్రమాదవశాత్తు వరిగడ్డి వామి దగ్ధమైన సంఘటన మండలంలోని ఐటీవరం గ్రామంలో మంగళవారం జరిగింది.ఐటి వరం గ్రామానికి చెందిన దూదిపల్లి.పెద్ద సత్యంకు చెందిన వరిగడ్డి వామికి ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి గడ్డి పూర్తిగా దగ్ధమైంది.ఎర్రగొండపాలెం అగ్నిమాపక కేంద్రానికి సమాచారమందించారు.గ్రామస్థులు మంటలను ఆర్పివేశారు.70 వేల రూపాయల నష్టం జరిగిందని గ్రామస్థులు తెలిపారు.

# వైసీపీ విధ్వంసానికి ఐదేళ్లు

### - వైసీపీది విధ్వంసం.. మాది అభివృద్ధి పథం: ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఉద్ఘాటన

జనసముద్రం న్యూస్ రెంటచింతల. జనవరి 07.ఐదేళ్ల వైసీపీ అరాచకాలకు, విధ్వంసాలకి సజీవ సాక్ష్యాలతో శాపగ్రస్తమై, అప్రతిష్ఠ పాలై చరమాంక దశలో ఉన్న వైసీపీ పార్టీకి నిండు నూరేళ్లు నిండాయని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం రెంటచింతలలో పర్యటించిన ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు సీసీ రోడ్లను ప్రారంభించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ రోడ్ లోని టీడీపీ ముఖద్వారం పునర్నిర్మాణం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వైసీపీ విధ్వంసానికి సజీవ సాక్ష్యంగా నిలిచి కూల్చివేతకు గురైన ముఖద్వారం పునర్నిర్మాణానికి టీడీపీ నేత గొంటు ఆదిరెడ్డి పూనుకుని నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. వైసీపీ గుండాలకు విధి విధానాలు మార్చుకుంటారని ఆరు నెలలు సమయమిచ్చాం, తీరు మారకుంటే జరిగే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే తీవ్రంగా హెచ్చరించారు. ఇప్పుడు తాము అధికారంలో ఉన్నా గత ప్రభుత్వ విధ్వంస పరిపాలన ఆనవాళ్ళు చెరిపివేయాలి, వ్యవస్థల్ని చక్కదిద్దాలి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలన్న దృఢ సంకల్పంతో ఉన్న ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు తాము వ్యవహరిస్తున్నామన్నారు. గత వైకాపా ప్రభుత్వం రూ. 11 లక్షల కోట్లు ఆర్థిక లోటుతో రాష్ట్రాన్ని ముంచితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టాలని వృద్ధాప్యం మరచి రాష్ట్ర శ్రేయస్సుకు అహర్నిశలు పాటుపడుతూ మమ్మల్ని కూడా అదే బాటలో సంక్షేమం, అభివృద్ధి, ప్రజా సమస్యలపై స్పందిస్తూ ముందుకు సాగాలన్న చంద్రబాబు ఆదేశం మేరకు తాము పని చేస్తుంటే అది చేతకానితనంగా భావించే అవాకులు చెవాకులు మాట్లాడే వైసీపీ నాయకులకు, లేనిది ఉన్నట్లుగా, ఉన్నది లేనట్లుగా సృష్టించే సోషల్ మీడియాకు ఒక్కసారి సైగ చేస్తే మిమ్మల్ని తుక్కురేగ కొడతారని, కానీ చట్టాన్ని గౌరవించి పనిచేసే, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించే వాళ్ళము కాబట్టే మీరు ఈ ఆరు నెలలు స్వేచ్ఛగా తిరిగారన్నారు. గత ప్రభుత్వంలో మీరు చేసిన దోపిడీలు, దుర్మార్గాలు, వేధింపులు,దౌర్జన్యాలు, రౌడీయిజాన్ని పల్నాటి ప్రాంత ప్రజలు జీవితాంతం ఎప్పటికీ మర్చిపోరని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని వైసీపీ నాయకులను, గుండాలను, రౌడీలను హెచ్చరిస్తున్నానన్నారు. చట్ట పరిధిలో తప్పు చేసిన ప్రతి ఒక్కరికి వడ్డన తప్పకుండా ఉంటుందన్నారు. రైతుల భూములు దోపిడీ చేసి వరికపుడిశెల ప్రాజెక్టు తేకపోతే శాశ్వతంగా రాజకీయాలను తప్పుకుంటానని సవాలు చేసిన రామకృష్ణారెడ్డి సిగ్గుందా నీకు? గత ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయం సన్యాసం తీసుకుంటానని అన్నమాట నీకు గుర్తు లేదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ సిగ్గులేని నాయకుడా మీకు ఆదర్శం వైసీపీ నాయకులారా? నేటికీ శాంతియుతంగా ఉంటే పల్లెల్లో మా పార్టీ వాళ్ళ పై దౌర్జన్యాలు



చేస్తారా? ఖబడ్దార్ ఒక్కొక్కరి సంగతి తేలుస్తా ఒళ్ళు దగ్గర పెట్టుకుని మసలుకోండి, ఒక్క అవకాశం ఇస్తే మీరు ఊరు వదిలి పారిపోతారు కానీ సమాజం ప్రశాంతతను కోరుకునే వ్యక్తిని కాబట్టే పల్నాడులో ఫ్యాక్షనిజన్ని తగ్గించే దిశగా ప్రయత్నిస్తున్నామన్నారు. సమాజంలోని అన్ని మతాల, వర్గాల, కులాల, వివిధ పార్టీలకు చెందినవారికి న్యాయం జరగటమే సామాజిక న్యాయం అన్నారు. వైసీపీ అనాలోచిత, దుర్మార్గ చర్యలతో ఆరోగ్యశ్రీ అటకెక్కే పరిస్థితి నెలకొందని, ఫీజు రియంబర్స్మెంట్ పరిస్థితి అలాగే ఉందని, డ్వాక్రా మహిళలు పొదుపు చేసుకున్న సొమ్మును కూడా దోచుకున్న దొంగలు మీరు రైతు సమస్యల పట్ల, విద్యుత్ సమస్యల పట్ల ఆందోళనలు చేస్తారా? మీకు సిగ్గు వేయడం లేదా అని దుయ్యబట్టారు. మీ చేతకానితనం, అరాచకత్వం తో ఈ రాష్టం ఏ విధంగా నష్టపోయిందో చర్చకు రావడానికి తెలుగుదేశం సిద్దమని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. రైతులకు ఒక్క ఎకరా కూడా నీళ్లు ఇవ్వక, ఏడుసార్లు విద్యుత్ ఛార్జీల భారం మోపి ప్రజా సంక్షేమం పట్టని వైకాపా ప్రభుత్వం ఇకపై రోడ్లెక్కి ధర్నాలు చేస్తే వైసీపీ నాయకులను అక్కడే నిలదీస్తానని ఆయన హెచ్చరించారు. మీకు ధైర్యం ఉంటే ధర్నాకు రండి.. మీకు మేము ఎదురొస్తాం.. అక్కడే తేలుద్దాం.. మీరు అసత్యాలు మాట్లాడుతుంటే మేము చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. మీరు ఇంకొకసారి వస్తే ఫేస్ టు ఫేస్, జాతీయ స్థాయిలో గాని, రాష్ట్రస్థాయిలో గాని మీ అక్రమాలను బయట పెట్టడానికి తెలుగుదేశం సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియపరుస్తున్నానన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టీడీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి, ఏపీ శిల్పారామం ఛైర్మన్ మంజులరెడ్డి, సీనియర్ నేత దండే శివయ్య, గొంటు సుమంత్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, నియోజకవర్గం ఎస్సీ కన్వీనర్ మామిడి రవి, సిద్దయ్య, షేక్ బుజ్జి, దుగ్గింపూడి ఇన్నారెడ్డి, తుమ్మా జోజి రెడ్డి, ఏచూరి వెంకట సైదయ్య, నాళం బాబు, ముని నాయక్ తదితర టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం:- ఏటి కృష్ణ

జనసముద్రం జనవరి 07: డిండి :-



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి భద్రతలను పరిరక్షించే విషయంలో ఏనాడో విఫలమైందని దేవరకొండ నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఆమనగంటి కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ ప్రధాన కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.దాడితో శాంతి భద్రతల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైన విషయాన్ని చాలా స్పష్టంగా,ప్రత్యక్షంగా చూస్తున్నామన్నారు.హెూం మంత్రిత్వ శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన చేతిలో ఉంచుకుని బీజేపీ కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు గుండాలాగా, రౌడీలాగా రాళ్లతో కర్రలతో దాడికి పాల్పడుతుంటే ఆనందంగా తిలకిస్తున్న రేవంత్ రెడ్డి దాడి విషయమై ఇంత వరకు స్పందించకపోవడం చాలా సోచనీయమని,బాధాకరమైన విషయం అన్నారు.బిజెపి పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యాలయం వద్ద బిజెపి కార్యకర్తలపై దాడులు జరుగుతుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారని ప్రభుత్వంపై ఏటీ కృష్ణ మండిపడ్డారు. ఇలాంటి దాడులను ఆపకపోతే, భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.






## రాజకీయాల్లో నైతిక విలువలు ఉండాలి

### కార్యకర్తలకు అండగా ఉంటా

### వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి బీ జనసముద్రం న్యూస్ జనవరి 7

ప్రజాస్వామ్యంలో తాను నైతిక విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. లక్కిరెడ్డిపల్లి మండలం లోని తన స్వగృహంలో మంగళవారం రామాపురం మండలం రాచపల్లె పంచాయతీ, గంగనేర్ క్వార్టర్స్ కు చెందిన గాలివీటి నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చి రమేష్ కుమార్ రెడ్డి ని దుశ్శాలువాలతో సన్మానించి, పూలమాలలు, పుష్ప గుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు. తనపై ప్రేమ అభిమానాలతో తనను నమ్ముకున్న కార్యకర్తలకు తాను రుణపడి ఉంటానని, వారిని నా కుటుంబ సభ్యులుగా భావిస్తానని రమేష్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా కార్యకర్తలకు తెలియజేశారు. తాము అధికారంలో ఉన్న, లేకపోయినా నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు వారి కష్టనష్టాల్లో పాలుపంచుకుంటానని రమేష్ కుమార్ రెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, వివిధ మండలాల నుంచి వచ్చిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి సంచార చేపల విక్రయ వాహనం ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ,జనవరి,08(జనసముద్రం న్యూస్)

ఇందిరా మహిళా శక్తి లో భాగంగా మండల మహిళా సమఖ్య వెల్దండ పరిధిలోని చెర్కూర్ గ్రామ ఐక్య సహకార సంఘం వారికి విజయ మహిళా సంఘం నుండి బుర్ర శాంతమ్మ,కేశమోని భాగ్యమ్మ, సంతోష మహిళా సంఘం నుండి చేర్క జంగమ్మ,చైతన్య మహిళా సంఘం నుండి సత్యమ్మ,గంగపుత్ర సంఘం నుండి గాండ్ల బాలమణి, మొత్తం 5 మందికి మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్ (సంచార చేపల విక్రయ వహనం) కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది ఈ యొక్క వాహనం మొత్తం రూపాయలు 10 పది లక్షలు ఇందులో 60% సబ్సిడీ (600000)ప్రధానమంత్రి మత్య సంపద యోజన (pmmsy) 40 శాతం (400000)సభ్యుల వాటదనం total 10 లక్షలతో యూనిట్ ప్రారంభించడం జరిగింది యూనిట్ నీ ప్రారంభించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు భారతమ్మ,గ్రామ సంఘం అధ్యక్షురాలు శ్రీలత, రాములు ఏపీఎం,గెల్వలమ్మ సీసీ, యాదగిరి సీసీ,రాములయ్య సీసీ,రవి సీసీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏం మోతిలాల్ నాయక్ మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎన్నం భూపతి రెడ్డి సింగల్ విండో మాజీ వైస్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్ యాదవ్ మాజీ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్క రాజశేఖర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ మాజీ సర్పంచ్ కంటోన్ పల్లి రామకృష్ణ కిషన్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ లింగారెడ్డి పల్లి అల్లి భాయి తదితరులు పాల్గొనడం జరిగింది




## నేడు పసుపులేటి జయరామయ్య 5 వర్ధంతి సందర్భంగా గొప్ప అన్నదానం

కాశీనగరం ,అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్, జనవరి :07



ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె నుండి 2.5 కి మీ దూరంలో అప్పారావు సర్కిల్ కాశీ నగరం నందు వెలసీయున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు కీర్తిశేషులు పసుపులేటి జయరామయ్య ఐదవ వర్ధంతి సందర్భంగా వారి కుమార్తె సాత్విక సహకారంతో 08-01-2025 మధ్యాహ్నం 1:00 గంట నుండి రాత్రి 7 గంటల వరకు గొప్ప అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది అని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం (నిత్య అన్నదాన ఆశ్రమం) చైర్మన్: సుబ్రమణ్యం స్వామి ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరు సేవా భావం తో వారి పిల్లల పుట్టిన రోజులకు ,పెద్దలు పెళ్లిరోజులకు, మరి ఏ ఇతర శుభకార్యాల కైన అన్నదానం జరిపించదలచిన వారు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను 9030068619, 7893603901, 8501005384, 8688069374, 8096480915,9440883354,9703105755



## పట్లవీడు కూటమి నాయకులకు జనసముద్రంన్యూస్ దినపత్రిక నూతన సంవత్సర 2025 క్యాలెండర్ అందజేత

జనసముద్రంన్యూస్, జనవరి 7, వెల్దుర్తి, పల్నాడు జిల్లా.

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం లోని పట్లవీడు గ్రామంలో టీడీపీ,జనసేన నాయకులకు జనసముద్రంన్యూస్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు జనసముద్రంన్యూస్ దినపత్రిక వెల్దుర్తి మండల రిపోర్టర్ బి.హనుమంతరావు, కాకతీయ న్యూస్ దినపత్రిక రిపోర్టర్ పాగళ్ళ చంద్రశేఖర్, పల్నాడు ప్రజానాడి న్యూస్ ఛానల్ రిపోర్టర్ కె.ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.



## డి టి ఓ కార్యాలయంలో డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 7) కరీంనగర్ పట్టణంలోని కలెక్టర్ కాంప్లెక్స్ స్థానిక డిటిఓ కార్యాలయంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డైరీ మరియు క్యాలెండర్ డిటిఓ శ్రీ ఉగ్రం నాగరాజు చే టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ఆవిష్కరింపచేయనైనది. ఈ సందర్భంగా టా ప్ర రాష్ట్ర శాఖ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లతోపాటు ఆర్టీసీ మరియు సింగరేణి పెన్షనర్స్ కొరకు పోరాటం చేస్తున్న ఏకైక సంస్థ టా ప్ర అని తెలిపినారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ పి ఎస్ విధానాన్ని అదే మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి తాను మేనిఫెస్టోలో పొందుపరచి హామీ ఇచ్చిన విధంగా తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నూతన పిఆర్సి ని జూలై 2023 నుండి అమలు చేస్తూ పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఏ లను వెంటనే విడుదల చేయాలని ఆర్టీసీ మరియు సింగరేణి కార్మికులకు కనీస పెన్షన్ రూపాయలు 15000 చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఈ సందర్భంలో వారు డిమాండ్ చేసినారు.కార్యక్రమంలో టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ ట్రెజరరీ ఇటువంటి తిరుమలయ్య ,కోహెడ చంద్రమౌళి,సొల్లేటి రమణా రెడ్డి, దామెర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు



## మంత్రి పొంగులేటిని కలిసిన నియోజకవర్గ నాయకులు

జనసముద్రం న్యూస్. అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఉన్న సమస్యలు, అభివృద్ధికి కావలసిన పనులను గురించి మంత్రికి వివరించారు. ఈ మేరకు పొంగులేటి, సానుకూలంగా స్పందించారు. అన్ని వేళల అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రమేష్, కోటగిరి సత్యంబాబు, రావు గంగాధరరావు, చిన్న శెట్టి యుగంధర్, బత్తుల అంజి, పర్సా వెంకట్, ఎర్రగోర్ల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదాల నివారణ కోసమే రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి - హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి //జనవరి 7 హుజురాబాద్)

ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని హుజురాబాద్ లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి రంబుల్ ట్రిప్స్ ఏర్పాటు చేస్తున్నామని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం హుజురాబాద్ లోని సైదాపూర్ మూల మలుపు వద్ద రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు లో భాగంగా ఆయన మాట్లాడారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని ఆయన అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఎంతో జాగ్రత్తగా నడపాలని, ముఖ్యంగా మత్తు పదార్థాలు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదల సంఖ్య చాలావరకు తగ్గించవచ్చని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లేవారు సీటు బెల్టు వేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే వెహికిల్స్ సీజ్ చేయడంతోపాటు వారి లైసెన్స్ కూడా రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ సీఐ తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, ఎస్సై యునెస్ అహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు విద్యుత్ లైన్ల మంజూరుకై పరిశీలించిన డిఈ

### ఎన్నో సంవత్సరాల నుండి కరెంటు లైన్ కోసం ఎదురుచూస్తున్న పోడు రైతులు.

### వర్షాధార పంట మీద ఆధారపడ్డ పోడు రైతులకు భరోసా ఇచ్చిన కరెంట్ డిఇ.







జనసముద్రం న్యూస్ జనవరి 7బయ్యారం మండలం నామలపాడు పంచాయతీ ధర్మాపురం గ్రామంలో ఆదివాసి గిరిజనుల ప్రజలు సాగు చేసుకుంటున్న పోడు భూముల సర్వే నెంబర్ 452 లో సుమారు 2000 ఎకరాలకు పై చిలుక భూములకు గత 60 ఏళ్లుగా వర్షాధారం మీద ఆధారపడి సాగు చేసుకుంటున్నామని, విద్యుత్ సౌకర్యం లేక వ్యవసాయానికి అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఎంత కష్టపడి వ్యవసాయం చేసిన సమయానికి నీళ్లు అందక తీవ్రంగా నష్టపోతున్నమని వెంటనే విద్యుత్ లైన్ల సౌకర్యం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ని ఆ గ్రామ పోడు రైతులు కోరడంతో వారి ఆదేశాల మేరకు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి విజయ్ కుమార్ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయుటకు ఆ సర్వే నెంబర్లు గల పోడు భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఎమ్మెల్యే తో మాట్లాడి అతి త్వరలో రెండువేల ఎకరాల పోడు భూములకు విద్యుత్ లైన్ మంజూరు చేస్తామని సానుకూలంగా తెలిపారు. దీంతో 60 యేండ్లగా ఎదురుచూస్తున్న కళ నెరవేరుతుందని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య కి, డి ఈ విజయ్ కుమార్ కి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ కి స్థానిక ఆదివాసి గిరిజన పోడు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, ధనసరి వీరభద్రం, సైదులు, దారం రఘుపతి, రాంమ్మూర్తి, జంపన్న, రాందాసు, రైతులు పాల్గొన్నారు.

# కరీంనగర్ గురుకులంలో ఫుడ్ పాయిజన్






(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 7 (

కరీంనగర్ పట్టణం శర్మానగర్ లోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.సోమవారం సాయంత్రం తిన్న ఆహారంతో రాత్రి 12గంటలకు ఒకరి తర్వాత ఒకరు వాంతులు చేసుకోవడంతో పాఠశాల సిబ్బంది రాత్రి 19 మందిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.ఉదయం నలుగురిని తరలించారు...ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.ఫుడ్ పాయిజన్ ఘటనలపై విచారణ చేయాలి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలిఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ కరీంనగర్ పట్టణంలో లోని శర్మ నగర్ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటన జరగడాన్ని నిరసిస్తూ, ఫుడ్ పాయిజన్ ఘటన లపై సమగ్ర విచారణ జరిపించాలి అని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ , ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న ఏమాత్రం కూడా వాటిపైన విచారణ జరిపించకుండా కేవలం హంగులు, ఆర్భాటాలకే కాంగ్రెస్ ప్రభుత్వం పరిమితమయింది అని వారు అన్నారు. కరీంనగర్ పట్టణంలో శర్మ నగర్లోని జ్యోతిబాపూలే గురుకులాల్లో విద్యార్థులు రాత్రి భోజనంలో ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు హాస్పటల్లో చేరిన పరిస్థితి నెలకొంది అని దీనికి కారణమైన కాంట్రాక్టర్లను మరియు ఆర్ సి ఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. నాసిరకమైన ,నాణ్యతలేని కూరగాయలను కాంట్రాక్టర్లు వారి కక్కుర్తి తో విద్యార్థుల జీవితాలతో చెలగట మడుతున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో కాంట్రాక్టర్లు తక్కువ ధరకు పట్టి నాసిరకమైన కూరగాయలను వస్తువులను సప్లై చేస్తూ విద్యార్థుల చావులకు కారణమవుతున్నారు. కావున కాంట్రాక్టర్లని వారిపై చర్యలు తీసుకొవాలి, అదేవిధంగా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న ఆర్ సి ఓ పైన జిల్లా కలెక్టర్ గారు సస్పెన్షన్ వేటువేయాలని ఈ సందర్భంగా కోరడం జరుగుతుంది. దాంతోపాటు కేవలం సస్పెండ్లు చేయడమే కాదు వారి పైన సమగ్రమైన విచారణ చేసి ఇట్లాంటి హత్యలు జరగకుండా ప్రభుత్వాలు పనిచేయాలని వారు అన్నారు. కరీంనగర్ లో జరిగిన ఘటన పైన స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దీనిపైన స్పందించాలి అని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరవింద్, శ్రీకాంత్,ఏఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి హేమంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు వినయ్,రాకేష్,సందేశ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# ఎల్కతుర్తి మండలం తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు అవమానం.

### తహశీల్దార్ కార్యాలయంలో అధికారి జగత్ సింగ్ నిర్లక్ష్యం కారణంగా చెత్త కుప్పలలో జాతీయ జెండాలు.






జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ జనవరి7:

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో తహశీల్దార్ మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రర్డ్ కార్యాలయం ఆవరణంలో అధికారి జగత్ సింగ్ నిర్లక్ష్యం వల్ల చెత్త కుప్పలలో జాతీయ జెండాలు.జాతీయ జెండా అనేది దేశపు గుర్తింపు,సార్వభౌమత్వానికి చిహ్నం.ఇది సాధారణంగా ప్రాతినిధ్యం వహిస్తున్న దేశపు చరిత్ర,సంస్కృతి,విలువలను సూచించే విలక్షణమైన రంగులు, నమూనాలు,చిహ్నాలతో కూడిన దీర్ఘచతురస్రాకార వస్త్రం జెండా.ఈ జెండాను సాధారణంగా ప్రభుత్వ భవనాలు,పాఠశాలలు,క్రీడా ఈవెంట్‌లు వంటి బహిరంగ ప్రదేశాల్లో ఎగురవేయడం ద్వారా ఒకరి దేశం పట్ల గౌరవం,దేశభక్తిని ప్రదర్శించడం జరుగుతుంది.త్రివర్ణ పతాకం భారతీయుల గౌరవ పతాకం.దాని గౌరవానికి భంగం కలగకుండా చూసుకోవడం ముఖ్యం.జెండాను నేలమీదగాని,నీటిమీదగానీ పడనీయకూడదు. ఎంతో ప్రాధాన్యం ఉన్న మువ్వన్నెల జెండాను ఒక ప్రభుత్వ అధికారి తహసీల్దార్ మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రర్డ్ కార్యాలయం ఆవరణంలో చెత్త కుప్పలలో కుప్పలుగా జాతీయ జెండాలు పడవేశారు.జెండా కనిపిస్తే సామాన్యుడు సైతం సెల్యూట్ చేస్తాడు మరి ఒక మండల స్థాయి అధికారి ఆఫీస్ ఆవరణంలో చెత్త కుప్పలలో జాతీయ జెండాలు దొరకడం గమర్హం.మండల ప్రజలకు అవగాహనా కల్పించాలిసినవారే ఇలా చేయండం ఎల్కతుర్తి మండలం లో చేర్చనీయాంశంగా మారింది.

# న్యూస్ 24 తెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించిన కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.07)

జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్ప ప్రాథమిక పాఠశాలలో న్యూస్ 24 తెలుగు ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తొమ్మిదో వార్డు కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి హాజరయ్యారు.అతనితో పాటు 12వ వార్డు కౌన్సిలర్ హరిప్రసాద్ రావు,కో ఆప్షన్ సభ్యులు దాసరి శంకర్,సత్యనారాయణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్,పాఠశాల ఉపాధ్యాయులు మరియు ప్రజాప్రతినిధులు హాజరై ఈ కార్యక్రమాన్ని మరింత ఘనతను చేకూర్చారు.న్యూస్ 24 తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు విద్యార్థుల విద్యార్థులకు నోటు పుస్తకాలు,చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మెట్టు బాల్ రెడ్డి మాట్లాడుతూ, "న్యూస్ 24 తెలుగు జర్నలిజం విధానాలు ప్రజలకి మేలుకలిగించే విధంగా ఉండటం అభినందనీయం.మీడియా అనేది సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడే గొప్ప ఆయుధం.ఈ క్యాలెండర్ సామాజిక సందేశాలతోపాటు,ప్రతి రోజూ ఒక ప్రత్యేక ఆలోచనను ప్రేరేపించేలా రూపొందించడం గొప్ప విశేషం" అని అన్నారు.క్యాలెండర్ రూపకల్పనలో చూపిన సృజనాత్మకతను కౌన్సిలర్లు మరియు కో ఆప్షన్ సభ్యులు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రముఖులు, జర్నలిస్టులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు స్థానిక ప్రజలు హాజరై క్యాలెండర్ విశిష్టతను ఆస్వాదించారు.ప్రత్యేక ఆకర్షణలు క్యాలెండర్‌లో ప్రతిరోజూ చైతన్యపరిచే సందేశాలతో పాటు,విద్యార్థులకు పాఠశాల స్థాయిలో మీడియా విలువలను గుర్తించేందుకు ప్రేరణ కలిగించే సమాచార అంశాలు పొందుపరచ బడ్డాయి.ఈ వేడుకలో న్యూస్ 24 తెలుగు ప్రతినిది చిన్నపాక సంజయ్ కుమార్ మాట్లాడుతూ,"క్యాలెండర్ ఒక సాధారణ గోడచిత్రం మాత్రమే కాదు,అది సమాజానికి మార్గదర్శకమయ్యే ఓ ప్రత్యేక సాధనం. ఇది న్యూస్ 24 తెలుగు విజయవంతమైన జర్నలిజం ప్రయాణానికి మరో మైలురాయి" అని తెలియజేశారు.ఈ వేడుకలో న్యూస్ 24 తెలుగు జర్నలిజం విధానాలు సమాజంలో పాజిటివ్ మార్పులు తీసుకురావడానికి ఎంతగానో కృషి చేస్తున్నాయని వివిధ వక్తలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ రిపోర్టర్ లు తాల్క రాములు, జహీరుద్దీన్, మొక్క ఉపేందర్, చుంచు కుమార్ లతో పాటు ఆర్జికే 9వ వార్డు మహిళా అధ్యక్షురాలు దీప్తి రెడ్డి, నైన్త్ వార్డు ఉపాధ్యక్షులు విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# బలరామావతారంలో భద్రాద్రి రాముడు.





జన సముద్రం జనవరి7 బ్యూరో చీఫ్ టెంపుల్

టౌన్ భద్రాచలం.దివ్య క్షేత్రమైన భద్రాచలంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో భాగంగా మంగళప్రదమైన మంగళవారం భద్రాద్రి రాముడు బలరామావతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. వ్యవసాయ ప్రియుడైన బలరాముడు హలాన్ని అనగా రైతు దున్నే నాగలిని ఆయుధంగా చేసుకుని రైతు శ్రేయోభిలాషిగా బలరాముడు ఖ్యాతి గడించారు. బలరాముని దర్శించుకున్నభక్తులు ఉ భయతెలుగురాష్ట్రాల ప్రజలు, ముఖ్యంగా రైతులు ధన ధాన్యాలతో పాడిపంటలతో సుఖంగా ఉండాలని బలరాముని ప్రార్థించారు.జై శ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్ అంటూ భక్తి పారవశ్యం తో స్వామి వారిని ధ్యానించారు.



## నేషనల్ అవార్డ్ గ్రహీత కిన్నెర మల్లయ్య కు ఘన సన్మానం.

జన సముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్)

కురవి మండల కేంద్రానికి చెందిన దళిత నాయకుడు కిన్నెర మల్లయ్య కి సావిత్రిబాయి పూలే ఎక్సలెంట్ జాతీయ అవార్డు వరించిన సందర్భంగా కురవి మండల కేంద్రంలోని పుర ప్రముఖులు ఘనంగా సన్మానించారు.ఇట్టి అవార్డు కేంద్ర మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి,ఫిల్మ్ మహా అకాడమీ చైర్మన్ ప్రతాపని రామకృష్ణ గౌడ్, దైవాజ్ఞ శర్మ ఎం శోభారాణి సినీనటుడు మాణిక్ నిర్వాహకులు దైద వెంకన్న అనిత దంపతుల చేతుల మీదుగా అవార్డు ప్రదానం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో గొల్లపల్లి రజినీకాంత్, ఆవిరె, మోహన్ రావు బాలగాని శ్రీనివాస్ , చిన్నం గణేష్ ,బాదే వీరభద్రం, కొర్ని అనిల్, బండి మల్లయ్య, దైద వీరయ్య కిన్నెర ఉపేందర్,పాషా,సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో రైతు మృతి

### యువకుడికి త్రుటిలో తప్పిన ప్రాణాపాయం...

### ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై బండి రాజేష్..



చిగురుమామిడి(జనసముద్రం న్యూస్ ప్రతినిధి):ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో ఓ రైతు అక్కడికక్కడే మృతి చెందిన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే పోలీసులు గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.రేకొండ గ్రామానికి చెందిన గంద్రత్ భీమయ్య(55) అనే రైతు తన వ్యవసాయ పనుల నిమిత్తం తీసుకువచ్చిన ట్రాక్టర్ డబ్బాను రేకొండ పరిధిలోని బండారిపల్లెకు చెందిన వెంకటయ్య అనే రైతుకు అప్పగించి తిరిగి ట్రాక్టర్ ఇంజన్ తో వస్తుండగా శివారులోని రాయిని చెరువు మత్తడి వద్ద ప్రమాదవశత్తు అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది.ఈ ఘటనలో భీమయ్య అక్కడికక్కడే తీవ్ర గాయాలతో మృతి చెందాడు.ట్రాక్టర్ పై ఉన్న పక్క రాష్ట్రానికి చెందిన వలస వచ్చిన మరో పిల్లాడికి త్రుటిలో ప్రాణాపాయం తప్పిందని గ్రామస్తులు తెలిపారు.ట్రాక్టర్ బోల్తా పడుతుండగా ట్రాక్టర్ పైనుంచి దూకడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు.ప్రమాదం జరిగిన వెంబడే అక్కడే ఉన్న రైతులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.హుటా హుటానా అక్కడికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి,స్థానికుల నుండి వివరాలు అడిగి తెలుసుకొన్నారు.మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.మృతుడికి భార్య,వివాహము అయిన ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు ఉన్నారు.



## ఈనెల 25 నుండి సంగారెడ్డి లో జరిగే సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

జనసముద్రం న్యూస్ గాంధారి జనవరి 7

గాంధారి మండల కేంద్రంలో సిపిఎం నాలుగో మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోతిరాం నాయక్ వెంకట్ గౌడ్ మాట్లాడుతూఈనెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని ఆ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు రాష్ట్ర మహాసభల సందర్భంగా ఇంటింటికి సిపిఎం పేరుతో ఈ 20 రోజుల పాటు సిపిఎం కార్యకర్తలు ప్రతి ఒక్క ఇంటికి వెళ్తారని కావున ప్రజలు సహకరించాలని అన్నారు అదేవిధంగా ఈ రాష్ట్ర మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చలు జరిపి వారి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని కావున ప్రజలు ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు , మోతిరామ్ , వెంకట్ గౌడ్ మండల నాయకులు కిషన్ రావు, మధు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర అండర్ పాస్ నిర్మాణం కోసం పోరాటాన్ని కొనసాగిస్తాం

### -అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటి




యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.06,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే దాట డానికి అండర్ పాస్ నిర్మాణం చేసేవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటి కన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య,కో- కన్వీనర్లు మందడి సిద్ధారెడ్డి,కంచి మల్లయ్య తెలియజేశారు.మంగళవారం అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో సదస్సు నిర్వహించినారు.ఈ సందర్భంగా ఎల్లయ్య,సిద్ధారెడ్డి,మల్లయ్య పాల్గొని మాట్లాడుతూ ఈనెల 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అండర్ పాస్ నిర్మాణం వెంటనే చేపట్టాలని,ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,ప్రమాదంలో గాయపడి వికలాంగులైన వారికి నష్టపరిహారం ఇవ్వాలని నిర్వహిస్తున్న ధర్నాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.ఇప్పటికైనా పాలకులు ప్రజల ప్రాణాలు కాపాడడానికి బాధ్యత తీసుకోవాలని వారు సూచించారు.రోడ్డు నిర్మాణం జరిగన నుండి అనేకమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని మరిన్ని ప్రాణాలు పోకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకొని అండర్ పాస్ నిర్మాణం వెంటనే చేపట్టాలని వారు సూచించారు.అనంతరం గ్రామ అధ్యక్షులుగా భువనగిరి రాములు,ఉపాధ్యక్షులుగా ఆర్. భాగ్య,కార్యదర్శిగా వై.జనార్ధన్, సహాయ కార్యదర్శిగా ఈ లక్ష్మీ నరసయ్య ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రమేష్, కిష్టయ్య, సుందరమ్మ,యాదగిరి,దానయ్య,భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను స్థానిక సమస్యలను పరిష్కరించాలి.

### సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్.





మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 7మహబూబాబాద్ టౌన్. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను స్థానిక సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ ఆఫీస్ ముందుమహా ధర్నా చేయడం జరిగింది. మున్సిపల్ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ గత నెల డిసెంబర్ 8వ తారీకు నుండి 20వ తారీకు వరకు 12 రోజులపాటు 36 వార్డులలో 36 దళాలు వేసుకొని ఇంటింటికి సిపిఎం. సమస్యల అధ్యయనం చేయడం జరిగింది. ప్రజల స్పందన బాగా ఉందని ఇచ్చిన హామీలు ఏది కూడా పూర్తిగా అమలు కావడం లేదని స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మున్సిపాలిటీ అధికారులు ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నటువంటి సమస్యలు. మహబూబాబాద్ పట్టణంలో చిరు వ్యాపారులు పేదలు రోడ్ల పక్కన నేల మీద పండ్లు కూరగాయలు లాంటి చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకొని జీవిస్తున్నారు. వీరికి తొర్రూరు బస్టాండ్ స్థలము ఓసి క్లబ్ స్థలాన్ని కేటాయించి స్ట్రీట్ వెండర్ జోన్స్ గా అభివృద్ధి పరచాలి. పట్టణంలో పేదలు గత అనేక సంవత్సరాల నుంచి ఇల్లు కట్టుకొని నివసిస్తున్న ప్రతి ఇంటికి పట్టాలు. ఇంటి నెంబర్లు .రోడ్లు సైడ్ కాలువలు ఏర్పాటు చేయాలి. మహబూబాబాద్ మున్సిపాలిటీలో కలిసిన విలిన గ్రామాలకు ప్రత్యేక నిధులను కేటాయించి అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలి. మహబూబాబాద్ పట్టణం నుండి అంబేద్కర్ కాలనీ వరకు ఏటిగడ్డ నుండి గాంధీ పురం వరకు ఫాతిమా స్కూల్ నుండి శనిగపురం వరకు డివైడర్స్ వేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి పట్టణ సుందరీకరణ జరగాలి. దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు. రేషన్ కార్డులు. మహిళలకు 2500 రూపాయలు. వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్స్ డబుల్ పెంచి ఇవ్వాలి. మహబూబాబాద్ మున్సిపాలిటీ అయినందున జాతీయ ఉపాధి హామీ పథకం తీసివేశారు. కాబట్టి ఉపాధి హామీ పథకం లాంటి ప్రత్యేక పథకాన్ని తీసుకురావాలి. కొత్తగా నిర్మాణం చేసిన కూరగాయల మార్కెట్ మటన్ మార్కెట్ ను వెంటనే ప్రారంభం చేయాలి. అదేవిధంగా గాంధీ పార్కును మళ్లీ యధావిధిగా పునరుద్ధరించాలి. రైల్వే గేట్ పరిసర ప్రాంతాలలో రైల్వే ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. అదేవిధంగా రైల్వే బ్రిడ్జి శిథిలావస్థలో ఉంది కాబట్టి ఆ స్థలంలో కొత్త బ్రిడ్జిని నిర్మించాలి. పట్టణంలో మిషన్ భగీరథ పైప్లైన్ వేయనిచోట వెంటనే కొత్త పైపులైన్ వేయాలని డిమాండ్ చేశారు. లేనివిడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య. జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్. వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు. పట్టణ కమిటీ సభ్యులు దేవత్ హేమా నాయక్. చీపిరి యాకయ్య. కుమ్మరి కుంట్ల నాగన్న. చాగంటి భాగ్యమ్మ. బానోతు వెంకన్న. నక్క సైదులు. ఏరియా కమిటీ సభ్యులు యమగాని వెంకన్న. తోట శ్రీనివాస్. ఎస్ కే తజ్జు. బేతమల్ల విజయ .మందుల మహేందర్. తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా, ఉద్రిక్తల నడుమ మంత్రి ఉత్తమ్ హామీతో హమాలీల సమ్మె విరమణ



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయి హమాలీ కార్మికులకు పెంచిన కూలి రెట్ల జి.ఓ ను విడుదల చేయాలని ఈ నెల జనవరి 1 నుండి నేటి వరకు 7 రోజులగా చేసిన నిరవధిక సమ్మె సివిల్ సప్లయి మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి హామీతో సమ్మె విరమణ చేస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ తెలిపారు.మంగళవారం రోజున కూలి రేట్ల జీ.ఓను విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా (AITUC) ఆధ్వర్యంలో గత వారం రోజులుగా చేస్తున్న సమ్మె నేడు 7వ రోజు ఉద్రిక్తలకు దారితీసింది. సమ్మెలో భాగంగా ఈ రోజు ఉదయం భువనగిరి ఎం. ఎల్. ఎస్ గోడౌన్ వద్ద బీహార్ ప్రైవేట్ హమాలీల ద్వారా స్టేజ్ 1 లారీ లోని పిడిఎస్ బియ్యాన్ని రేషన్ షాపులకు పంపించాలని సివిల్ సప్లయి అధికారులు టౌన్ పోలీస్ అధికారుల సహకారంతో ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ హమాలీ కార్మికులతో లారీ గోడౌన్ బయటకు పోకుండా లారీకి ఎదురుగా కూర్చొని అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంలో తోపులాట మరియు తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మధ్యాహ్నం జలసౌధ ఇరిగేషన్ శాఖ రాష్ట్ర కార్యాలయంలో పౌరసరఫరాల శాఖామాత్యులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, హమాలీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమయ్య తదితరులతో కూడిన ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో అక్టోబర్ 4న జరిగిన వేతన ఒప్పందం ప్రకారం హమాలీ రేట్లను వెంటనే పెంచి అమలు చేయాలని చాడ వెంకట్ రెడ్డి మంత్రి గారికి వివరించగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ 2 రోజుల్లో జి.ఓ.ను విడుదల చేస్తామని, మరియు ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అప్రూవల్ అయిందని, దానికి అనుగుణంగా సమ్మెను విరమించాలని కోరినారు. అక్టోబర్ 4న జరిగిన ఒప్పందంలో భాగంగా పెరిగిన హమాలీ రేట్ల బకాయిలను చెల్లించాలని కోరగా చెల్లిస్తామని అదే విధంగా స్వీపర్లకు, హమాలీలకు యూనిఫాం కుట్టుకూలితో సహా చెల్లిస్తామని, బోనస్‌ను రూ.7500లు చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నామని, దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటు బాక్సు రూ.900లకు పెంచిన అగ్రిమెంట్ ప్రకారం ఇస్తామని హమాలీలు ఆందోళన చెందొద్దని మంత్రి ఉత్తమ్ గారి విజ్ఞప్తి మేరకు రాష్ట్ర, జిల్లాల నాయకులతో సంప్రదించి మెజార్టీ నిర్ణయం ప్రకారం సమ్మెను విరమించినట్లు ఇమ్రాన్ తెలిపారు. గత 7 రోజులుగా ఐక్యంగా సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేసిన హమాలీలకు, స్వీపర్లకు, సహకరించిన అధికారులకు మరియు ప్రింట్ /ఎలక్ట్రానిక్ మీడియాకు పేరు పేరున ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, సివిల్ సప్లయి హమాలి యూనియన్ భువనగిరి పాయింట్ అధ్యక్షులు గౌరవంతుల శ్రీనివాస్, నాయకులు ముదిగొండ బస్వయ్య, పిన్నం జగన్, ముడుగుల స్వామి, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్, చంద్రయ్య, పాండరి, కిష్టయ్య, పరశురాములు, రాజు, స్వామి, నర్సింహా, నరేష్, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ, శారద, శోభ పాల్గొన్నారు.

## అప్పుల ఊబిలో కూరుకుపోయి.. రైతు బలవన్మరణం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 7

మహబూబాబాద్ జిల్లామరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. అప్పుల బాధ తాళలేక టీలవత్ దేవేందర్ (40) అనే యువ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యవసాయ పెట్టుబడుల కోసం అధిక వడ్డీలకు డబ్బు తీసుకున్న దేవేందర్, పంట నష్టాలతో కుంగిపోయాడు. అప్పు తీర్చలేక మనోవేదనకు గురైన అతను పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. దేవేందర్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చుట్టుపక్కల గ్రామాల రైతులు కూడా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."చేనులో పంటలు పండాలంటే చెమటలు చిందించాలి.. కానీ ఇక్కడ పంటలు పండించినా రైతు మాత్రం నిలువునా కాలిపోతున్నాడు.." అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవేందర్ మృతితో అతని కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది.

## జనవరి 12న సంక్రాంతి ముగ్గుల పోటీలను జయప్రదం చేయండి

### మామిండ్ల సాంబలక్ష్మి పెరుగు కుమార్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 7

మహబూబబాద్ పట్టణ పరిధిలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 12 ఆదివారం ఉదయం 9 గంటలకు స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం వీరభవన్ ముందు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొనదలచిన వారు తమ యొక్క పేర్లను ఫోన్ ద్వారా మరియు ఆరోజు వచ్చి పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఎవరి రంగులు వారే తెచ్చుకొనగలరు న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం , 12వ తేదీన జరిగే బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పాల్గొంటారుప్రథమ బహుమతి 5016ద్వితీయ బహుమతి 3016తృతీయ బహుమతి 2016నాలుగవ బహుమతి 1016మరియు కన్సోలేషన్ బహుమతులు కలవు పాల్గొన్న వారందరికీ బహుమతులు ఇవ్వబడునుసంప్రదించవలసిన నెంబర్లు 98664796669959343360 966038001





## సిసి రోడ్లు మరియు మరమ్మతులకు 20 లక్షలనిధులు తీర్మానం చేయించిన కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.07)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాల్ కార్యాలయం కౌన్సిల్ మీటింగ్ లో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ రెండో వార్డ్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్,మరియు ఎన్ ఎఫ్ సి నగర్ వార్డ్ 2 మార్కెట్ రోడ్ నుండి ఎల్లప్ప ఇంటి వరకు 20 లక్షల నిధుల తీర్మానము చేయించడము జరిగింది.మరియు కమ్యూనిటీ హాల్ కి సిసి నార్త్ రోడ్ ని కూడా తీర్మానము చేయించడము జరిగింది.పెడింగ్ వర్క్బ అన్ని చేయమని మరియు గుంతల బీటి ప్యాచ్ లను,సిసి ప్యాచ్ లను వెయ్యాలని మీటింగ్ తెలపడము జరిగింది.యోగేష్ ని ఆఫీస్ తరఫున అందరు సన్మానిచడము జరిగింది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం08,జనవరి,2025

# మసీదు అభివృద్ధికి కృషి చేసిన పంజగల శ్రీనివాసులు




జనసముద్రం న్యూస్,రాప్తాడు మండలం జనవరి 7 రాప్తాడు మండలం శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ మరియు మండల ఇంచార్జ్ ధర్మవరపు మురళి గత ఎన్నికల ప్రచారంలో భాగంగా రాప్తాడు మండలం జగన్ అన్న కాలనీ ముస్లిం సోదరులకు మసీదు అభివృద్ధికి కృషి చేస్తానని మాట ఇవ్వడంతో మంగళవారం రోజు మండల కేంద్రంలోని జగనన్న కాలనీ లో పంజగల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మసీదు అభివృద్ధికి వారి కోరిక మేరకు 30 వేల రూపాయలు పంజగల శ్రీనివాసులు అందజేశారు.

మసీదు అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేసిన పంజగల శ్రీనివాసులు గారిని తమ నివాసంలో ముస్లిం సోదరులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాప్తాడు మండల శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ కి, మండల ఇంచార్జ్ ధర్మవరపు మురళి కి ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలుపుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రంగనాయుడు, బూత్ కన్వీనర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యోగేష్ ను సన్మానించిన కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డి



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (జనవరి.07) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీలో గత మూడు సంవత్సరాల నుండి స్వచ్ఛ సర్వేక్షన్ ఇన్చార్జిగా పనిచేసిన యోగేష్ ఘట్కేసర్ మున్సిపాలిటీకి రెండు సార్లు జాతీయ అవార్డులు రావడానికి ముఖ్యపాత్ర వహించిన యోగేష్ ను అభినందిస్తూ శాలువా సన్మానం చేసిన కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డి.మరియు ఇక్కడ ఎంతో బాధ్యతగా పనిచేసిన ఇతనికి రాష్ట్ర సిడిఎమ్ఏ ఆఫీసులో సిడిఎంఏ కోఆర్డినేటర్ గా ఉద్యోగం రావడం జరిగింది. ఈ సందర్భంగాఅతనికిశభాకాంక్షలుతెలుపుతూసన్మానించినది

# టు టి ఫ్ డైరీ, క్యాలండర్ అడిషనల్ డైరెక్టర్ నారెడ్ల .ప్రశాంత్ రెడ్డి చే ఆవిష్కరణ




జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి: తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టు టిఫ్) డైరీ, క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో టు టీఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న మాట్లాడుతూ పెండింగ్ మెడికల్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని,అదే విధంగా పెండింగ్ డి ఎ లను, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, సీఎం సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను త్వరలోనే నెరవేర్చాలని కోరారుజిల్లా అధ్యక్షులు కడెం సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఉయ్యాలా బిక్షమయ్య గార్లు మాట్లాడుతూ ఫిట్మెంట్ ను 50%తో పిఆర్ సి ప్ర కటించాలని, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులుకు బెనిఫిట్స్ను తక్షణమే చెల్లించాలని, 317 జీఓ భాధితులకు త్వరగా స్వంత ప్రాంతాలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి పాల్వంచ హరికిషన్, కార్యదర్శి కుంచం నర్సింహులు, జిల్లా ఉపాధ్యక్షులు మేకల సూరిబాబు, కల్పన, ప్రతిభా భాషిణి, సంగెం రవి, సంగిశెట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ డైరెక్టర్ల సెక్రెటరీల లాతో జనరల్ బాడీ మీటింగ్



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి: శ్రీ డా. రియాజ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ వారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్లు , సెక్రెటరీలతో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ యాదాద్రి భువనగిరి చైర్మన్ అవైస్ రెహమాన్ చిస్తి కార్యదర్శి యం. సుధీర్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి చైర్మన్ జిల్లాలోని గ్రంథాలయాలలో ఉన్న సమస్యలను పరిషత్ చైర్మన్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలియజేశారు.

# జీవితంపై విరక్తి చెంది చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య



జనసముద్రం న్యూస్ గాంధారి జనవరి 7 గాంధారి మండలం ముదెల్లి గ్రామం లోని మహమ్మద్ గౌస్‌బాబాఏడాన్‌బాబా,32సంలు, అనేవ్యక్తి బతుకుదెరువు నిమిత్తం దుబాయికి పోయి మూడు నెలల క్రితం తిరిగి గ్రామానికి వచ్చినప్పటి నుండి తన భార్య కి మధ్య ఇద్దరికీ మనస్పర్థలు వచ్చి ఆమె పుట్టింటికి పోయినది, పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి రెండు మూడు రోజులు ఉండి తిరిగి తల్లిగారింటికి వెళ్లి ఎంత బతిలాడిన రానందున తను జీవితంపై విరక్తిచెంది

ముదెల్లి గ్రామ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలిసిన గాంధారి ఎస్ఐ గాంధారి తహసిల్దార్ మోదెల్లి చెరువు దగ్గరికి వెళ్లి స్థానిక ఫైర్ స్టేషన్ సిబ్బందితో సహాయక చర్యలు చేపట్టినారు, చీకటిఐనా శవం దొరకనందున, మంగళవారం రోజు తెల్లవారు జామున శవాన్ని చెరువునుండి వెలికి తీసినారు పోస్టమార్టం కొరకు బాన్సువాడ ఆసుపత్రికి పంపినారు. మృతునికి ఆరిఫ్ ఐదు సంవత్సరాల కొడుకు, సమీరా 8 సంవత్సరాల కూతురు కలరు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అల్పాహారం సదుపాయం



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 7 హుజురాబాద్) హుజురాబాద్ పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉదయం , సాయంత్రం ప్రత్యేక స్టడీ అవర్స్ ను గత నెల రోజులనుండి కొనసాగిస్తున్నారు.,

ఈ క్రమంలో సాయంత్రం స్టడీ అవర్స్ కు హాజరయ్యే విద్యార్థులకు ఆకలి నుండి ఉపశమనానికి గాను కళాశాల అధ్యాపకుల ఆర్థికసహాకారంతో మంగళవారం సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ ను కళాశాల ప్రిన్సిపాల్ వి. అంజనేయరావు అందజేశారు. ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మీరు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుతో పాటు,మీకు ఏమన్నా సందేహాలు ఉంటే సంబధిత అధ్యాపకులతో నివృత్తి చేసుకొని వందశాతం ఫలితాలు సాధించాలి అని తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పెరిగిన సివిల్ సప్లై హమాలి రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలని నిరవధిక సమ్మె




జనసముద్రం న్యూస్ జనవరి 8 హుజూర్నగర్ నియోజకవర్గం రవికుమార్ సివిల్ సప్లై హమాలీ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర సివిల్ సప్లై మంత్రి జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ డిమాండ్.

గత నాలుగు రోజుల నుండి సివిల్ సప్లై హమాలీ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలు కొనసాగుతా ఉన్నాయి. హుజూర్నగర్ సివిల్ సప్లై హమాలీ లు చేస్తున్న సమ్మెకు భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ సమితి సంఘీభావం మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాలసిన మాట్లాడుతూ వారి న్యాయమైన కోరికలను తక్షణమే తీర్చాలని, గత సంవత్సరం జరిగిన వడంబడిక ప్రకారం ఆనాడు ఎలుబడిన జీవోని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రజా పంపిణీ వ్యవస్థ రాష్ట్రంలో నాలుగు రోజులుగా ఎలాంటి పంపిణీ చేయకపోవడంతో నిరుపేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు, తమ ఆరోగ్యం బాగో లేకుంటే ఆరోగ్యం బాగు చేసుకోవడం కొరకు ఈఎస్ఐ కార్డు కావాలని కోరటం సామాన్యమైన కోరిక అని వారన్నారు. న్యాయమైన కోరికలను సివిల్సప్లై మంత్రివర్యులు జోక్యం చేసుకొని సమస్యల పరిష్కరించి ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలAITUC జిల్లా అధ్యక్షులు జడశ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఎల్లావుల రాములు రమేష్ బానోత్ సైదులు,, జక్కుల మల్లయ్య,పానుగోతు గోపి, బానోత్ బిక్షం, బెల్లంకొండ రామ్మూర్తి చక్రాల వెంకటేశ్వర్లు,గొల్ల గోపు వీరేశం, ములకపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఘనంగా జన్మదిన వేడుకలు పిట్టల బాలరాజ్ శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



యాదాద్రి భువనగిరి జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ జన్మదిన సందర్భంగా మంగళవారం భువనగిరి పట్టణంలో కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు మధ్యన జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి పూలమాలికలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిట్టల బాలరాజ్ కాంగ్రెస్ పార్టీ లో విద్యార్థి దశ నుండే ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడి గా ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్, ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా

యువజన కాంగ్రెస్, జిల్లా సేవా దళ్ పనిచేసి రాష్ట్ర కార్యదర్శి గా ఎదిగారని భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో క్రమశిక్షణ తో నిబద్ధతతో పనిచేసిన నాయకుడని అన్నారు.

ఇలాంటి జన్మదినం వేడుకలను నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జరుపుకోవాలని

శ్రీ లక్ష్మీనరసింహస్వామి, ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా పలు సామాజిక సేవలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బాలయ్య గారు గుమ్మడిల రమేష్ కౌన్సిలర్సలావుద్దీన్ శివకుమార్ సోమ రవీందర్ రెడ్డి, పోతంశెట్టి శ్రీనివాస్ నిసంగి కళ్యాణ్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ధర్మకర్త ప్రేమ్ కుమార్ ఎండి జానీ కరీం ఎండి కాలియాVనాగరాజు, గౌరీ, ఇమ్రాన్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకుడు పిట్టల బాలరాజ్ జన్మదిన వేడుక

**ఫోటో రైటప్ బాలరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బర్రె జహంగీర్**

భువనగిరిటౌన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ జన్మదిన సందర్భంగా మంగళవారం భువనగిరి పట్టణంలో కేక్‌కట్‌చేసికాంగ్రెస్‌నాయకులుమధ్యనజరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి పూలమాలికలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిట్టల బాలరాజ్ కాంగ్రెస్ పార్టీ లో విద్యార్థి దశ నుండే ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడి గా ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్, ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా

యువజన కాంగ్రెస్, జిల్లా సేవా దళ్ పనిచేసి రాష్ట్ర కార్యదర్శి గా ఎదిగారని భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో క్రమశిక్షణ తో నిబద్ధతతో పనిచేసిన నాయకుడనిఅన్నారు. ఇలాంటి జన్మదినం వేడుకలను నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో జరుపుకోవాలని

శ్రీ లక్ష్మీనరసింహస్వామి, ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా పలు సామాజిక సేవలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బాలయ్య గారు గుమ్మడిల రమేష్ కౌన్సిలర్సలావుద్దీన్ శివకుమార్ సోమ రవీందర్ రెడ్డి, పోతంశెట్టి శ్రీనివాస్ నిసంగి కళ్యాణ్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ధర్మకర్త ప్రేమ్ కుమార్ సేవల పట్టణ అధ్యక్షులు రాగూర్ ప్రకాష్ సత్యనారాయణఎండి జానీ కరీం ఎండి కాలియాVనాగరాజు, గౌరీ, ఇమ్రాన్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సమస్యల పరిష్కారానికై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్

**- జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా**

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ కుమార్ మరియు పిడి లకు వినతి పత్రం**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి7 మహబూబాబాద్‌జిల్లాలోసమస్యలుపరిష్కరించకపోతే ఆందోళన బాట తప్పదు ఆందోళనలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్ నేడు అంగం వాడి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు ఈ ఆందోళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లారీశ్వరి లు మాట్లాడుతూ అంగన్వాడీలకు గౌరవ వేతనం 26వేల రూపాయలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు

సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు అందించాలని కోరారు అంగన్వాడీ టీచర్లకు టాప్స్ అందించాలని డిమాండ్ చేశారు అదనపు ఆప్స్ ని రద్దు చేయాలని కోరారు రద్దుచేసి పని భారం తగ్గించాలని కోరారు పెండింగ్లో ఉన్న ఇంటి అద్దెలు గ్యాస్ బిల్స్ తదితర బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు ఎంపీపీ ఎస్ పాఠశాలలో క్లబ్ అయినటువంటి అంగన్వాడీ సెంటర్లను ప్రభుత్వ నిర్ణయాలకు విరుద్ధంగా ఏకపక్షంగా హిస్టారికన బయటకు పంపించే చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు, అంగన్వాడీ కేంద్రాలకు పక్కాభవనాలు నిర్మించి టాయిలెట్స్ త్రాగునీరు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు ఖాళీగా ఉన్నటువంటి టీచర్ ఆయా పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు సంబంధిత మంత్రి సీతక్క స్పందించి వెంటనే ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు పరిష్కరించకపోతే అంగన్వాడి లతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన బాట తప్పదని వారు హెచ్చరించారు

ఈ ఆందోళన కార్యక్రమంలో చిర్రా లక్ష్మీనరసమ్మ ఎల్లారీశ్వరి లలిత సౌమ్యశ్రీ పద్మ శివమ్మ బి పద్మ సరిత భానుమతి స్వప్న మహాలక్ష్మి దాసరి కవిత రమా రాజ్యలక్ష్మి సక్కుబాయి శారద యాకలక్ష్మి పెరుగు కుమార్ వెలుగు శ్రావణ్ కేదాసు రమేష్ నక్క నాగార్జున వికాస్ వెంకటేష్ డి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# వినాయకపురంలో ఏజెన్సీ చట్టాల ఉల్లంఘనదేవస్థానం చైర్మన్ గా ఆదివాసీనే నియమించలి




అశ్వారావుపేట జనవరి 7(జనసముద్రం న్యూస్): మండల పరిధిలోని వినాయకపురం చిలకల గండి ముత్యాలమ్మ వారి దేవస్థానం చైర్మన్ గా గిరినేతరుడిని నియమించడం పట్ల ఆదివాసి సంఘాలు బగ్గుమంటున్నాయి. మైదాన ప్రాంతం వలే కాకుండా ఏజెన్సీలో గిరిజనులకు ప్రత్యేక హక్కులు, చట్టాలు ఉన్నాయని పిసా చట్టం తీర్మానం ప్రకారం మాత్రమే నడుచుకోవాలని నిబంధనలు ఉన్నప్పటికీ, పిసా చట్టాన్ని ఉల్లంఘించి ఏకపక్షంగా దేవస్థానం చైర్మన్ గా ఒక గిరినేతరుడిని నియమించటంఅన్యాయమని,వెంటనేవినాయకపుర ం చిలకలకండి ముత్యాలమ్మ వారి దేవస్థానం కమిటీని రద్దుచేసి, ఆదివాసీనే దేవస్థానం చైర్మన్ గా నియమించాలని ఆదివాసి సంఘం నాయకులు పాయం దుర్గారావు, బండారు సూర్యనారాయణ, తంబళ్ల రవి తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వినాయకపురంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసి ఎమ్మెల్యే అయి ఉండి కూడా ఆదివాసి చట్టాలను ఉల్లంఘిస్తుంటే చూస్తూ ఊరుకుంటున్నారని,చట్ట ప్రకారమే నడుచుకోవాలని ఏజెన్సీ చట్టాలను గౌరవించాలని, దేవస్థానం చైర్మన్ గా ఆదివాసీలనే నియమించాలని, ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ, దేవాదాయ శాఖ కమిషనర్ ను కలిసి అనేకసార్లు విన్నవించామని, అందరూ సానుకూలంగా గిరిజన చట్టాలను గౌరవిస్తామని ఆదివాసీలనే దేవస్థానం చైర్మన్ గా నియమిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఆ హామీలను తుంగలో తొక్కి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులు ఏకపక్షంగా వ్యవహరించి నిబంధనలకు విరుద్ధంగా ఒక గిరిజనేతరుడిని దేవస్థానం చైర్మన్గా నియమించారని, వెంటనే ఆ కమిటీని రద్దుచేసి ఆదివాసీలనే దేవస్థానం చైర్మన్ గా నియమించాలని లేనిచో మండల వ్యాప్తంగా గిరిజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఆదివాసి సంఘం జిల్లా అధ్యక్షులు పాయం దుర్గారావు, రాష్ట్ర నాయకులు బండారు సూర్యనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంబళ్ళ రవి, దమ్మపేట మండల అధ్యక్షులు వాసం పోలయ్య, అశ్వారావుపేట ఎస్టీ సెల్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సింహాచలం, ఆదివాసీ సంఘం సీనియర్ నాయకులు పొట్టా రాజులు, మండలఅధ్యక్షులుపూనెంవెంకటస్వామి, నాయకులు సోడెంధర్మరాజు,గాలిరాంబాబు,కారంనాగేంద్రబాబు, గడ్డంచిట్టిబాబు,గంటనాగేష్‌తదితరులు పాల్గొన్నారు.

## ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం

### పాల్గొన్న వైస్ చైర్మన్ పలువుల మాధవరెడ్డి,కమిషనర్ చంద్రశేఖర్,కౌన్సిలర్లు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.7)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలో ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న వైస్ పలుగుల మాధవ రెడ్డి,కమిషనర్ చంద్రశేఖర్.ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ సమావేశంలో ఘటకేసర్ పురపాలక సంఘము నందు మరియు విలీనము అయినటువంటి గ్రామ పంచాయతిలలో అభివృద్ధి పనులలో భాగంగా సిసి రోడ్ లకు గాను రూ.410.00 లక్షలు,భూగర్భ డ్రైనేజిలు వేయుటకు గాను రూ.120.00 లక్షలు,మంచి నీటి పైప్ లైన్ వేయుటకు గాను రూ.25.00 లక్షలు,ఓపెన్ జిమ్ లకు రూ.22.00 లక్షలు,సిసి పాట్చ్ వేయుటకు గాను రూ.15.00 లక్షలు,స్ట్రీట్ లైట్ మరమత్తులు రూ.10.00 లక్షలు,సానిటేషన్ వాహనముల మరమత్తులు రూ.10.00లక్షలు మరియు ఇతర పనుల నిమిత్తము రూ.18.00 లక్షలు లక్కీ వైన్స్ నుండి సాయి నికిత వెంచర్ వరకు 50 లక్షల రూపాయలతో బిటి రోడ్డు కోసం మొత్తము పనులు రూ.680.00 లక్షలు ప్రవేశపెట్టగా సభ్యులందరూ



ఏకగ్రీవంగా ఆమోదించనైనది.మరియు అన్ని వార్డులలో అభివృది పనులు చేయాలనీ పాలక వర్గం సమక్షంలో ఆమోదం తెలుపడం జరగింది అని తెలిపారు.అదేవిధంగా నూతన పాలక వర్గం ఏర్పడిన నాటి నుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమలు సిసి రోడ్లు,బిటిరోడ్లు,యుజిడిపనులు,విధిదీపాలు,పార్కుల అభివృద్ధి,స్మశానవటికలు,గ్రావియార్డులు,ఇలా అనేక అభివృద్ధి పనులు మా పాలక వర్గం సహాయం తో,మున్సిపల్అధికారులసహకారంతోచేసుకున్నామని అంతే కాకుండా మూడు సార్లు జాతీయ స్థాయిలో స్వచ్ సర్వేక్షన్ అవార్డు లు కార్మికులు చేసిన సేవకి ప్రతి రూపంగా అవార్డులు అందుకున్నామని తెలుపుతూ ఈ ఐదు సంవత్సరల కాలంలో నాతో కలిసిపనిచేసినప్రతిఒక్కరికిపాలకవర్గానికి,మున్సిపల్ అధికారులకు,కార్మికులకు,నాయకులకు,పట్టణ ప్రజలకు,పత్రికసోదరులకు,ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి,2వ వార్డ్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి,3వ వార్డ్ కౌన్సిలర్ బొక్క సంగీత,4వ వార్డ్ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్,5వ వార్డ్ కౌన్సిలర్ కే.అనురాధ,6వ వార్డ్ కౌన్సిలర్ నస్రీన్ సుల్తానా,7వ వార్డ్ కౌన్సిలర్ ఎస్.నాగజ్యోతి,10వ వార్డు కౌన్సిలర్ బి.శశికళ,11వ వార్డ్ కౌన్సిలర్ కడుపోల్లమల్లేష్,12వవార్డ్కౌన్సిలర్ఎం.పద్మారావు,15 వ వార్డ్ కౌన్సిలర్ బి.నరేష్ యాదవ్,17 వ వార్డ్ కౌన్సిలర్ బి.నర్సింగ్ రావు,18వ వార్డ్ కౌన్సిలర్ కే రవీందర్,మరియుకోఆప్షన్సభ్యులుపి.అరుణ,షౌకత్, బొక్క సురేందర్ రెడ్డి,అసిస్టెంట్ ఇంజినీర్ పి.రాకేశ్ ,మేనేజర్ వెంకట్ రెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక సారథి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా కంబాలపల్లి సత్యనారాయణ

**మహబూబాబాద్ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షునిగా కంబాలపల్లి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ జనవరి 7

మహబూబాబాద్జిల్లాకలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా సాంస్కృతిక సారధి కళాకారులు, సభ్యుల మధ్య ఈ ఎన్నిక జరిగింది...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడం జరుగుతుందని,సాంస్కృతిక సారధి కళాకారుల సంక్షేమం కోసంపనిచేయడంజరుగుతుందని,నిత్యం అందుబాటులో ఉంటూ ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈసందర్భంగా కంబాలపల్లి సత్యనారాయణ, కృతజ్ఞతలు తెలిపారు..

ఎన్నికఅనంతరం నూతన జిల్లాఅధ్యక్షులు సత్యనారాయణ



ను డిపిఆర్ఓ పి రాజేంద్రప్రసాద్, సాంస్కృతిక సారధి సభ్యులు శాలువాతో సన్మానించారు..

ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు కొమురే వెంకన్న, గిద్దె రాంనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్, మునికుంట్ల ఐలేష్, బండ వెంకన్న, జిన్నా, ఉప్పరి సురేష్, బక్కి యాది, దేశెట్టి ప్రవీణ్, కందుకూరి అనిల్, దర్శనం యుగంధర్, ఆరేపల్లి నరేష్, పాష, సట్ల అంజలి, డాంగి రోజా, వజ్య రాజ్యలక్ష్మి, పోతు అశ్విని, చెడుపాక కవిత, ఈసం సింధుజా, కోదుమూరి కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో భక్తి పారవస్యం. గోదావరి తీరాన ఆహ్లాదదకర వాతావరణం

### భక్త శబరి వారసు లైన గిరిజనసాంప్రదాయాల సందర్శనం

జనసముద్రంజనవరి 7 బ్యూరో చీఫ్

టెంపుల్ టౌన్ భద్రాచలం

వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా దివ్య క్షేత్రమైన భద్రాద్రి లో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనంతో భక్తుల పారవస్యం తోపాటు పవిత్ర గోదావరి నదీతీరాన ఆహ్లాదకరమై వాతావరణం బుధవారం నుండి మొదలవుతోంది.

పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలం పవిత్ర పావన గోదావరి తీరాన కనీ విని ఎరుగని ఆహ్లాదదకరమైన వాతావరణంలో రాత్రి వేళలో ఒకపక్క పావని గోదావరినది..మరోపక్కభద్రాద్రిరామాలయం..



.మరో పక్కన విద్యుత్ దీపాలం కరణలతో కరకట్ట... మరో పక్కన గోదావరి బ్రిడ్జి ఆ నడుమ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారు మరియు ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ గార్ల చొరవతో శబరి వారసులైన గిరిజనుల సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా .గుడారాలు భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి... రండి తరలి రండి రాముని దర్శించుకోండి.. గిరిజన సంప్రదాయాలు తెలుసుకోండి... పావని గోదావరి తీరాన గుడారాలలో ఉండి రాత్రి వేళలో వెన్నెల మధ్య ఫైర్ క్యాంప్ మీ కుటుంబాలతో ఆనందంగా గడపండి మీకు సాదరంగా ప్రభుత్వ పక్షానస్వాగతం పలుకుతుందిభద్రాద్రి జిల్లా యంత్రాంగం. స్వాగతం శుభ స్వాగతం అంటోంది స్థానిక భక్త సమాజం.

## చైనా మాంజ అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### హుజురాబాద్ పట్టణ సీఐ తిరుమల గౌడ్

(జనసముద్రం న్యూస్

కరీంనగర్ ప్రతినిధి// జనవరి 7 హుజురాబాద్)

గాలిపటాల విక్రయదారులు చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు తప్పవని హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం పలు కిరాణాల్లో తనిఖీ సందర్భంగా ఆయనమాట్లాడారు.సంక్రాంతిపండుగసమీపిస్తుండడంతో చాలామంది గాలిపటాలను ఎగరవేయడం ఆనవాయితీగా వస్తుండడంతోముందస్తుగాతనిఖీలునిర్వహిస్తున్నామన్నారు . చైనా మాంజలు ఉపయోగించడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతాయన్నారు. కొన్ని సందర్భాల్లో మాంజాతో ప్రజలతో పాటు పక్షుల ప్రాణానికి కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా గాలిపటాలు ఎగరవేసే సమయంలో పక్షులు గాలిపటం సమీపంలోకి వచ్చినప్పుడు మాంజాలు వాటికి తాకి





మరణించిన సందర్భాలు ఉన్నాయని అన్నారు.

ఇలాంటి ప్రమాదకరమైన మాంజాను హుజురాబాద్ లో అమ్మకం చేస్తే వారిపై కేసు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యునస్ అహ్మద్ అలీ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యారత్న జాతీయ అవార్డు అందుకున్న కళాధర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ : జనవరి 7

(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి జిల్లాలోని రామగిరి మండలం రాంనగర్ కు చెందిన వాస్తవ్యులు కళాధర్ రెడ్డి విద్యారత్న జాతీయ అవార్డుకు డిసెంబర్15 న ఎన్నికై ఢిల్లీ రాజధాని సాయి మందిరంలోని కార్యక్రమానికి అని వార్య కారణాల వలన వెళ్ళేలేక పోయారు. అందుకని ఈ నెల 05న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డి ఎస్ ఏ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ జాతీయ కమిటి సభ్యులు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భూపెల్లి జ్యోతి, రాష్ట్ర కమిటి సభ్యుల చేతుల మీదుగా అందజేసినారు. విద్యారత్న నేషనల్ అవార్డును అందుకో గల కారణాలు తాను విద్యారంగంలో



దాదాపు 20 సంవత్సరాల నుండి పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా, కరస్పాండెంట్ గా విద్యార్థుల యొక్క అభివృద్ధికి , సామాజిక సేవలో భాగంగా ఒకప్పుడు మెదడు వాపు వ్యాధి వ్యాప్తి చెందుతున్న సమయంలో బెలడోనా మాత్రలు తమ విద్యార్థులకు పరిసర ప్రాంతాల వాసులకు ఉచిత పంపిణీ, అనాథ పాఠశాలలకు తాను విద్యార్థులు ఆర్థిక సాయం, అంద విద్యార్థుల పాఠశాలలకు విద్యార్థులు ఆర్థిక సాయం, దేశంలో భూకంపాలు సంభవించిన లాతూర్ వారికి తాను విద్యార్థులు అత్యధిక మొత్తంలో సహాయము, సమాజంలో అంటరాని తనము పాఠశాలలో సహపంక్తి భోజనాలు, అన్ని కులాలు సమానంగా ఏర్పాటు చేయడం, మూఢ నమ్మకాలపై అనేక కార్యక్రమాలు ఏర్పాటు, విద్యావంతుల వేదిక ద్వారా తెలంగాణ ఏర్పాటుకు ప్రజలను చైతన్యము, ఆర్థికంగా వెనుక బడిన విద్యార్థులకు ఉచిత విద్యా బోధన వీటి అన్నింటిని దృష్టిలో ఉంచుకోని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. తమకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## కొత్తూరి స్వామి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం, స్థానిక నాయకులు

### 5వేలు ఆర్థికసాయం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

పట్టణంలో ఇటివల అనారోగ్యంతో మృతి చెందిన కొత్తూరి స్వామి కుటుంబాన్ని చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశానుసారం చొప్పదండి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయులు ఆర్థిక సహాయం అందించిన చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, ఇట్టి కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, చందు, గంగయ్య గౌడ్, ముద్ధం తిరుపతి, గుర్రం రమేష్, రాజేందర్ రెడ్డి, గుంటి మల్లయ్య, కడారి శంకర్, మావురపు రాములు, కనుమల్ల రాజశేఖర్, యామతిరుపతి, పాలురి ప్రసాద్, బొడిగె తిరుపతి, అజయ్ బాబు, రాజేందర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు

## బునాదిగాని కాలువ పనులను సత్వరమే పూర్తి చేసి గోదావరి జలాలను రప్పించాలి

### -తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.07)

జనసముద్రం న్యూస్ ఆత్మకూరు (ఎం):-గత 20 ఏళ్లుగా నత్తనడకన నడుస్తున్న బునాదిగాని కాలువ పనులనుసత్వరమే పూర్తి చేసి గోదావరి నదీజలాలను అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మంగళవారంరోజునఆత్మకూరు(ఎం) మండలంలోని పల్లెర్ల గ్రామంలో రైతుసంఘంసభ్యత్వం చేర్పించారు. వారిసమస్యలనుతెలుసుకొనిచంద్రారెడ్డి మాట్లాడుతూ బీబీనగర్ మండలం మక్త అనంతారం నుండి అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు 91 కిలోమీటర్ల పొడవున సాగే ఈ బునాదిగాని కాలువ పనులుగత20ఏళగాపాలకులనిర్లక్ష్యంతోనత్తనడకనన డుస్తున్నాయన్నారు

ఇప్పటికే తవ్విన కాలువ సామర్థ్యాన్ని పెంచాలని ఎప్పుడో నిర్ణయం తీసుకున్నప్పటికీ అందుకు కావలసిన నిధులు మంజూరు చేయకపోవడం వల్ల పనులు పూర్తి కాలేదన్నారు.కాంగ్రెస్ రెండు టర్ములు,బిఆర్ఎస్ రెండు టర్ములు,ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకివచ్చి సంవత్సరం పూర్తి అయినప్పటికీ



కాలువ పనులను పూర్తి చేయడంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్నిప్రదర్శిస్తుందన్నారు.ఇట్టి కాలువకు నిధులు మంజూరైనవనిముఖ్యమంత్రి,ఎమ్మెల్యేలకుపాలాభిషే కాలుచేసినారే తప్ప కాలువలో తట్టెడు మట్టితీయ లేదన్నారు.

ఇట్టికాలువవల్లబీబీనగర్,భువనగిరి,వలిగొండ,మోట కొండూర్,ఆత్మకూర్,మోత్కూర్,అడ్డగూడూర్ మండలాలకుసాగునీరుఅందేఅవకాశంఉందన్నారు. బస్వాపురం రిజర్వాయర్ లోకి వచ్చే గోదావరి నదీజలాలను తుర్కపల్లి మండలం సంగ్యా తండ నుండి డైవర్షన్ కాలువ ద్వారా వడపర్తి కత్వలోకి మళ్లించి షామీర్పేట్ వాగు నుండి అనాజిపురం చెరువులోకి రప్పించడం ద్వారా ఈ ప్రాంత రైతాంగంగోదావరిజలాలతోసాగుచేసుకునేఅవకాశం ఉందని అన్నారు.

భువనగిరి,ఆలేరు,తుంగతుర్తి నియోజకవర్గాలకు సంబంధించిన ముగ్గురు ఎమ్మెల్యేలు మరియు భువనగిరి ఎంపీ అందరూ అధికార పార్టీకి సంబంధించిన వారే అయినప్పటికీ ఎందుకు పనులు పూర్తి చేయట్లేదో సమాధానం చెప్పాలన్నారు.ఈ కాలువ పూర్తి కావడం వల్ల వేలాది ఎకరాల భూమి సాగులోకి వచ్చేందుకు అవకాశం ఉందన్నారు.

తక్షణమే కాలువ పనులు పూర్తి చేయాలని,లేదంటే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలునిర్వహిస్తామనిప్రభుత్వాన్నిహెచ్చరించారు .ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా నాయకులు వేములబిక్షం,రైతుసంఘంసీనియర్నాయకులు,మాజీ సర్పంచ్ వంటిపెంటి గోపాల్ రెడ్డి,మండల నాయకులునాయినిరాంరెడ్డి,తుమ్మలసత్యనారాయణ రెడ్డి,నాయిని కృష్ణారెడ్డికొమ్ము ఎల్లయ్య,రేసు యాదిరెడ్డి,లోడి గోపాల్,మధుసూదన్ రెడ్డి,జమ్ముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న గౌడ్ సైకిల్ పంపిణీ

జనసముద్రం న్యూస్ జనవరి 8

హుజూర్నగర్ నియోజకవర్గం రవికుమార్

వికలాంగుల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి చేయూత, హుజూర్నగర్ పట్టణంలో గతంలో వికలాంగులకు అందజేసిన ట్రై సైకిల్ పంపిణీలో భాగంగా ఆ రోజు మిగిలిన వారికి ఈరోజుఅధికారులచేఅందజేసిన నందుకు వికలాంగులు హర్షం వ్యక్తం చేయుచున్నారు, బూరుగడ్డ కు చెందిన బుద్దే సైదులుకు సైకిల్ పంపిణీ,



## లారీ బోల్తా డ్రైవర్ కు స్వల్ప గాయాలు



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం

జనవరి 7 మెదక్ జిల్లా:

కోళ్ల దాన లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడి డ్రైవర్ కు గాయాలైన సంఘటన చిన్నశంకరంపేట మండలం కోర్విపల్లి గ్రామ శివారులో మంగళవారం చోటు చేసుకుంది. మెదక్ నుండి చేగుంటకు కోళ్ల దాన లోడుతో వెళ్తున్న లారీ కోర్విపల్లి గ్రామ శివారులోకి రాగానే ప్రమదవశత్తూ రోడ్డు పై అడ్డంగా పడింది. దీంతో మెదక్- చేగుంట ప్రధాన రహదారిపై ఇరువైపులా వాహనాలు నిలిచి పోయాయి. లారీ డ్రైవర్ క్యాబిన్ లో ఇరుక్కు పోగా వాహన చోదకులు బయటకు తీయడంతో స్వల్ప గాయాలతో బయట పట్టాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నారాయణ గౌడ్ ఘటనాస్థలికి చేరుకొని ట్రాఫిక్ జాముకాకుండా చర్యలు తీసుకున్నారు. ఆర్టీసీ బస్సును డ్రైవర్ లారీ పైకి దూసుకు రావడంతో తప్పించే క్రమంలో లారీ బోల్తా పడింది అని డ్రైవర్ మహ్మద్ సోఫీ తెలిపారు.

## బిజెపి నాయకుల పోరాట ఫలితమే బీటి రోడ్డు బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి

వెల్దండ,జనవరి,08(జనసముద్రం న్యూస్)

బిజెపి నాయకుల పోరా ట ఫలితమే రాచూర్ గ్రామం నుండి వెల్దండ మండల కేంద్రానికి బీ టి రోడ్డు మంజూరు కావ డం జరిగిందని బీజేవైఎం మండల ఉపా ధ్యక్షు లు బీ. సురేష్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారూ..గత కొన్ని సంవత్సరాలుగా రాఘూర్ గ్రామ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బీటీ రోడ్డు మంజూరు కోసం అనేక మార్గాల ద్వారా ప్రయత్నాల కొనసా గించామని అన్నారు.పార్టీ ఆధ్వర్యంలో పాద యాత్ర నిర్వ హించామని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు అధికార యంత్రాంగానికి అనేక సార్లు వినతి పత్రాలు అందజేశామని అన్నారు.ఏది ఏమైనా రాచూర్ గ్రామస్తుల చిరకాల కోరిక బీటి రోడ్డు మంజూరు కావడం అభినందనీయమని త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు.




## ఆకస్మిక తనిఖీ

జనసముద్రంన్యూస్ భీమారం జనవరి 7: భీమారం గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ పనులను మంచిర్యాల డివిజనల్ పంచాయతీ అధికారి ధర్మారాణి మంగళవారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించారు మంచిర్యాల డివిజన్ పంచాయతీ అధికారి ధర్మారాణి మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ వరకు 100% ఇంటి పన్నులు వసూలు చేయాలని పారిశుద్ధ పనులు ఎప్పటికప్పుడు చేపడుతూ ఉండాలని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని సందర్శించి మొక్కలకు ప్రతిరోజు నీరందించాలని గ్రామపంచాయతీలో జనన మరణ రికార్డులు ఇంటి పన్ను వసూలు రికార్డులు తనిఖీ చేశారు వారి వెంట భీమారం గ్రామపంచాయతీ కార్యదర్శి టి కృష్ణమూర్తి ఉపాధి హామీ ఈసీ శ్రీనివాస్ రెడ్డి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ బన్సీలాల్ ఉన్నారు



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram